


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 1 సంచిక : 135 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం శుక్రవారం 27 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 135 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM FRI 27 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur





## రామరాజ్య స్థాపనకు మన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి

- శ్రీరామనవమి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు
- ధర్మానికి, సుపరిపాలనకు శ్రీరాముడు ప్రతీక అని వ్యాఖ్య
- ప్రజారంజక పాలన అందించే రామరాజ్యాన్ని స్థాపిద్దామని పిలుపు
- శ్రీరాముడి సుగుణాలతో ఆదర్శ జీవితం గడపాలని ఆకాంక్ష

పెన్ పవర్ డెస్క్:నేడు (మార్చి 27) శ్రీరామనవమి మహోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ధర్మానికి, సుపరిపాలనకు శ్రీరామచంద్రుడు ప్రతీక అని కొనియాడారు. ఆదర్శ పురుషుడు, కర్తవ్య పరాయణుడైన శ్రీరాముడు అవతరించిన, ఆయన కల్యాణం జరిగిన పవిత్రమైన రోజే శ్రీరామనవమి అని చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా ఆయన ఒక సందేశం విడుదల చేశారు. శ్రీరాముడు అంటేనే ప్రజారంజక పాలన అని, రామరాజ్యాన్ని స్థాపించుకోవడానికి

- మిగతా 2లో



### ఏపీ బస్సు ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి..

**మృతులకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటన**

- మార్కాపురం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం
- టిప్పర్‌ను ఢీకొని మంటలు వ్యాపించిన ప్రైవేట్ బస్సు
- ప్రమాదంలో 14 మంది సజీవ దహనం.. మరో 22 మందికి గాయాలు
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు పరిహారం ప్రకటించిన పీఎంఓ

## టిప్పర్‌ను ఢీకొట్టిన ప్రైవేటు బస్సు

## ఏపీలోని మార్కాపురం జిల్లాలో ఘటన

# 14 మంది సజీవ దహనం

02

- 23 మందికి గాయాలు వారిలో ఐదుగురి పరిస్థితి విషమం
- కిటికీ అద్దాలు పగులగొట్టి బయటపడ్డ కొందరు
- హైదరాబాద్ నుంచి పామూరు వెళ్తుండగా ఘటన
- మృతుల్లో ఇద్దరు జగిత్యాల జిల్లా రాయికల్ వాసులు

## సజ్జల మాటలు వింటుంటే నవ్వొస్తోంది



- అమరావతికి మద్దతిస్తామన్న సజ్జల వ్యాఖ్యలు హాస్యాస్పదమన్న కాల్వ శ్రీనివాసులు
- వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే జగన్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించాలని డిమాండ్
- గతంలో రాజధానిని శ్మశానంతో పోల్చిన విషయాన్ని గుర్తుచేసిన టీడీపీ
- ప్రజల దెబ్బతోనే వైసీపీకి ఇప్పుడు అమరావతి గుర్తొచ్చిందని విమర్శ
- చంద్రబాబు నేతృత్వంలో అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయని వెల్లడి

- మిగతా 2లో

## అమరావతికి చట్టబద్ధత కల్పించేలా ఏపీ క్యాబినెట్ తీర్మానం

- కీలక అంశాలపై ఏపీ క్యాబినెట్ తీర్మానాలు ఇవే!
- అమరావతికి చట్టబద్ధ హోదా కల్పించాలని కేబినెట్ తీర్మానం
- పునర్విభజన చట్టం సవరణ కోసం అసెంబ్లీలో తీర్మానానికి ఆమోదం
- రాష్ట్రవ్యాప్తంగా 96 కొత్త సివిల్ జడ్జి కోర్టుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- ఆస్తి పన్ను వడ్డీ మాఫీ, పలు సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం
- వడ్డెర సంఘాలకు ఖనిజ లీజుల్లో 50 శాతం రాయితీకి ఆమోదం

పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన ఏపీ కేబినెట్ సమా వేశంలో రాజధాని అమరావతికి సంబం ధించి అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకు న్నారు. అమరావతికి చట్టబద్ధమైన హోదా కల్పించేందుకు ఉద్దేశించిన తీర్మానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని కోసం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ను సవరించి, కొత్త రాజధానిగా 'అమరావతి' పేరును అధికారికంగా చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 28న జరగనున్న ప్రత్యేక శాసనసభ సమావేశంలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదం తెలుపనున్నారు. అనంతరం, పునర్విభజన చట్టంలో సవరణల కోసం ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి పంపుతారు. ఈ చర్యతో అమరావతి రాజధానికి చట్టపరమైన భద్రత లభించనుంది. ఈ సమావేశంలో మరిన్ని కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రంలో కొత్తగా 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, నీరుకొండలో

- మిగతా 2లో





## సీఎంపై వ్యాఖ్యలు: జోగి రమేశ్‌కు పోలీసుల నోటీసులు

- మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్‌పై కొత్త కేసు
- సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణ
- బాపట్ల జిల్లా భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- వారం రోజుల్లో విచారణకు రావాలని పోలీసుల నోటీసులు
- గత నెలలోనూ అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించినందుకు మరో కేసు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్‌కు పోలీసు లు నోటీసులు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్ర బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణల తో బాపట్ల జిల్లా

- మిగతా 2లో

## అబుదాబిపై ఇరాన్ క్షిపణి దాడి .. శకలాలు మీద పడి భారతీయుడి మృతి

- అబుదాబిలో కూల్చివేసిన క్షిపణి శకలాలు పడి ప్రమాదం
- ఈ ఘటనలో ఒక భారతీయుడు, ఒక పాకిస్థానీ మృతి
- మరో భారతీయుడితో పాటు ముగ్గురికి గాయాలు
- ఇరాన్ నుంచే దాడులు జరుగుతున్నాయని యూఏఈ వెల్లడి
- పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల ప్రభావమే ఈ ఘటన



పెన్ పవర్ డెస్క్:పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు విషాదానికి దారితీశాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రాజధాని అబుదాబిలో గురువారం జరిగిన ఓ ఘటనలో ఒక భారత జాతీయుడు ప్రాణాలు

- మిగతా 2లో



## ఇరాన్‌తో యుద్ధం విషయంలో నాటో దేశాల తీరుపై ట్రంప్ ఆగ్రహం

- ఇరాన్ మిలిటరీ నష్టపోయిందన్న ట్రంప్
- నాటో దేశాల నుంచి ఎలాంటి సహకారం లేదన్న ట్రంప్
- కీలక సమయంలో వారు ప్రవర్తించిన తీరు గుర్తుంచుకుంటామన్న ట్రంప్

పెన్ పవర్ డెస్క్:ఇరాన్‌తో యుద్ధం విషయంలో నాటో దేశాల నుంచి ఎలాంటి మద్దతు లభిం చడంలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని రోజుల పాటు జరిగిన యుద్ధంలో

- మిగతా 2లో

## అమరావతే శాశ్వత రాజధాని...

**ఏపీ క్యాబినెట్ సమావేశం పూర్తి వివరాలు....**



- అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించడం కోసం అసెంబ్లీ తీర్మానానికి క్యాబినెట్ ఆమోదం
- రాష్ట్రవ్యాప్తంగా 96 కొత్త కోర్టుల ఏర్పాటు, 1730 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- వడ్డెర సంఘాలకు క్వారీ లీజుల్లో ప్రాధాన్యత, రుసుముల్లో 50 శాతం రాయితీ
- పురపాలికల్లో ఆస్తిపన్ను వడ్డీ బకాయిల పూర్తి మాఫీకి కీలక నిర్ణయం
- ప్రైవేట్ కోచింగ్ సంస్థల నియంత్రణకు కొత్త నిబంధనలకు మంత్రిమండలి ఆమోదం

- మిగతా 2లో

### ప్రపంచంలో మోస్ట్ పాప్యులర్ నేతగా ప్రధాని మోదీ...

## పొంగిపోతున్న బీజేపీ నేతలు

- అమెరికా సంస్థ సర్వేలో ప్రధాని మోదీకి అగ్రస్థానం
- 68 శాతం అప్రూవల్ రేటింగ్‌తో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా గుర్తింపు
- ఇది దేశానికి గర్వకారణమంటూ బీజేపీ నేతల హర్షం
- మోదీ నాయకత్వంలో ప్రపంచవ్యాప్తంగా భారత్ ప్రతిష్ట పెరిగిందని వ్యాఖ్య
- సర్వే ఫలితాలను స్వాగతిస్తూ పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రుల అభినందనలు

- మిగతా 2లో



## అన్ని రాష్ట్రాల సీఎంలతో నేడు మోదీ సమావేశం

- పశ్చిమాసియా యుద్ధం.. నేడు ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ కీలక సమావేశం
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్న ప్రధానమంత్రి
- అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడనున్న మోదీ
- సంక్లిష్ట పరిస్థితులు సుదీర్ఘంగా కొనసాగే అవకాశముందన్న ప్రధాని

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

## ధరల పెంపు - హరిత పరిష్కారం

యుద్ధాలు ఎప్పుడు వస్తాయో మనం ముందుగా కనుక్కోవడం కష్టమే, కానీ వాటి వల్ల కలిగే ఆర్థిక నష్టాల నుండి మనల్ని మనం కాపాడుకోగలం. హరిత ఇంధనాల వినియోగం అనేది కేవలం పర్యావరణ హితం మాత్రమే కాదు, అది మన దేశ భద్రతకు సామాన్యుడి జేబుకు శ్రీరామరక్ష. యుద్ధ మేఘాల చాటున భారత్ స్వయం సమృద్ధి దిశగా నడవాలంటే హరిత పరిష్కారమే మార్గం. ప్రస్తుతం అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ - ఇరాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ దేశాలను వణికిస్తున్నాయి. ఈ యుద్ధం ప్రభావం కేవలం ఆ దేశాలకే పరిమితం కాకుండా, గల్ఫ్ రీజియన్ నుండి ముడి చమురు దిగుమతులపై ఆధారపడే మన భారత్ వంటి దేశాలపై తీవ్రంగా పడుతోంది. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 110-120 డాలర్లు దాటిపోవడంతో, మన దేశంలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు సామాన్యుడికి భారంగా మారుతున్నాయి. భవిష్యత్తులో మరే ఇతర ప్రపంచ యుద్ధాలు వచ్చినా మన ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం కాకుండా ఉండాలంటే, మనం విదేశీ ఇంధనాలపై ఆధారపడటం తగ్గించి, ప్రకృతి సిద్ధమైన 'హరిత ప్రత్యామ్నాయాల' వైపు మళ్లడం అత్యవసరం. ముందుగా రవాణా రంగంలో 'ఎలక్ట్రిక్ విప్లవం' రావాలి. పెట్రోల్ ధర వంద దాటిన వేళ, ఎలక్ట్రిక్ వాహనం (ఇఎ) వాడటం వల్ల కిలోమీటరుకు కేవలం 15 నుండి 20 పైసలే ఖర్చవుతుంది. ప్రభుత్వం అందిస్తున్న ఖఓ ఇ-ఆఖీఎఎఇ వంటి పథకాల ద్వారా ఎలక్ట్రిక్ టూ-వీలర్లపై దాదాపు 10,000 నుండి 30,000 వరకు రాయితీ లభిస్తోంది. ఇంధన కొరతను ఎదుర్కోవడానికి ఇది అత్యంత సులభమైన మార్గం. కేవలం వాహనాలే కాదు, మన ఇళ్లలో కూడా మార్పు రావాలి. 'పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం' ద్వారా ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే, నెలవారీ కరెంటు బిల్లుల నుండి విముక్తి లభిస్తుంది. 3 కిలోవాట్ల వరకు సోలార్ సిస్టమ్ పెట్టితే ప్రభుత్వం సుమారు 78,000 వరకు సబ్సిడీ ఇస్తోంది. దీనివల్ల మన సొంత విద్యుత్తు మనమే తయారు చేసుకోవచ్చు, తద్వారా చమురుతో తయారయ్యే థర్మల్ పవర్ పై భారం తగ్గుతుంది. మరో అద్భుతమైన ప్రత్యామ్నాయం 'ఇథనాల్ బ్లెండింగ్'. మన రైతులు పండించే చెరకు వ్యర్థాల నుండి తీసే ఇథనాల్‌ను పెట్రోల్‌లో కలపడం వల్ల విదేశాల నుండి దిగుమతి చేసుకునే ముడి చమురు అవసరం తగ్గుతుంది. ఇప్పటికే మన దేశం 15% నుండి 20% వరకు ఇథనాల్ కలిపిన పెట్రోల్‌ను విజయవంతంగా వాడుతోంది. ఇది రైతులకు ఆదాయాన్ని ఇవ్వడమే కాకుండా, పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గిస్తుంది. భవిష్యత్తు ఇంధనంగా పిలవబడే 'గ్రీన్ హైడ్రోజన్' వైపు భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. యుద్ధాల వల్ల గ్యాస్ సరఫరా నిలిచిపోయినా, నీటి నుండి ఉత్పత్తి చేసే ఈ హైడ్రోజన్ మన పరిశ్రమలకు, భారీ ట్రక్కులకు ఇంధనంగా మారుతుంది. ఇది పొగను విడుదల చేయదు, కేవలం నీటి ఆవిరిని మాత్రమే బయటకు పంపిస్తుంది. ముగింపుగా, యుద్ధాలు ఎప్పుడు వస్తాయో మనం ముందుగా కనుక్కోవడం కష్టమే, కానీ వాటి వల్ల కలిగే ఆర్థిక నష్టాల నుండి మనల్ని మనం కాపాడుకోగలం. హరిత ఇంధనాల వినియోగం అనేది కేవలం పర్యావరణ హితం మాత్రమే కాదు, అది మన దేశ భద్రతకు సామాన్యుడి జేబుకు శ్రీరామరక్ష.

## అబుదాబిపై ఇరాన్ క్షిపణి దాడి .. శకలాలు మీద పడి భారతీయుడి మృతి

- మొదటి పేజి తరువాయి

కోల్పోయారు. మరొక భారతీయుడు గాయపడ్డారు. గగనతలంలో పేల్చివేసిన బాలిస్టిక్ క్షిపణికి చెందిన శకలాలు జనావాసాలపై పడటంతో ఈ ఘోరం జరిగింది. ఈ దుర్ఘటనలో మొత్తం ఇద్దరు మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటనపై అబుదాబి మీడియా ఆఫీస్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. యూఏఈ గగనతల రక్షణ వ్యవస్థలు ఓ బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా అడ్డగించి కూల్చివేశాయని తెలిపింది. అయితే, ఆ క్షిపణి శకలాలు అబుదాబిలోని స్వీహాన్ వీధిలో పడ్డాయని పేర్కొంది. ఈ ప్రమాదంలో ఒక భారత, ఒక పాకిస్థాన్ జాతీయుడు మరణించారని ధృవీకరించింది. గాయపడిన ముగ్గురిలో ఒక యూఏఈ, ఒక జోర్డాన్, ఒక భారత జాతీయుడు ఉన్నారని, వారికి చికిత్స అందిస్తున్నామని వివరించింది. ఈ ఘటనలో పలు వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి.
పశ్చిమాసియాలో ఫిబ్రవరి 28 నుంచి మొదలైన ఘర్షణల పర్యవసానంగానే ఈ దాడులు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడుల్లో ఇరాన్ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు సైనిక ఉన్నతాధికారులు మరణించారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్.. పశ్చిమాసియాలోని అమెరికా, ఇజ్రాయెల్ స్థావరాలు, వారి మిత్రదేశాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులకు దిగుతోంది.
ఇరాన్ నుంచి వస్తున్న క్షిపణి, డ్రోన్ ముప్పులను తమ గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయని యూఏఈ రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వినిపిస్తున్న భారీ శబ్దాలు క్షిపణులను అడ్డగించడం వల్లే వస్తున్నాయని స్పష్టం చేసింది. ఈ ఘటనపై ప్రజలు అనవసరపు వదంతులను నమ్మవద్దని, కేవలం అధికారిక వర్గాల నుంచి వచ్చే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని అబుదాబి అధికారులు విజ్ఞప్తి చేశారు.

# టిప్పర్ ను ఢీకొట్టిన ప్రైవేటు బస్సు 14 మంది సజీవ దహనం

హైదరాబాద్/అమరావతి: ఆంధ్రప్రదేశ్ లోని మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 14 మంది సజీవ దహనమ య్యాయి. 23 మంది గాయపడ్డారు. ఇవాళ ఉదయం మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో కంకర లోడుతో వస్తున్న టిప్ప రన్ను హైదరాబాద్ నుంచి పామూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. హరికృ ష్ణ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పలకల క్వారీల మలుపు వద్ద చీమకుర్తి నుంచి కంకర లోడుతో వస్తున్న టిప్పర్ను ఢీకొట్టింది. దీంతో మంటలు చెలరేగగా, బస్సు పూర్తిగా దగ్ధంఅయింది. ఈ దుర్ఘటనలో ఘటన స్థలంలో 14 మంది ప్రయాణికులు సజీవ దహనమ య్యారు. బస్సు క్యాబిన్లో గుర్తు పట్టలేని విధంగా నాలుగు మృతదేహాలు ఉన్నాయి. బస్సు ప్రమాదం సమయంలో 40మంది ప్ర యాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం తో అప్రమత్తమైన స్థానికులు, ఘటనా స్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రుల ను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.

**క్షణాల్లో చెలరేగిన మంటలు**

వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. టిప్పర్ను బస్సు ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే బస్సులో మంటలు వ్యాపించాయి.ప్రమాదంతో బస్సు అద్దాలు పగలగొట్టి కొందరు ప్రయాణికులు కిందకి దూకారు. స్లీపర్ బస్సు కావడంతో బయటపడేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. మృతుల్లో ఎక్కువ మంది స్లీపర్ బెర్తులపై ఉన్నవాళ్లేనని తేలింది. బస్సు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బస్సు ప్రమాదంపై మార్కాపురం డీఎస్పీ నాగరాజు మాట్లాడుతూ.. మృతదేహాలను బయటకు తీసేందుకు. ప్రయత్నిస్తున్నామని, గాయపడ్డవారికి మార్కాపురం ఆస్పత్రిలో చికిత్స జరుగుతోందని చెప్పారు.

### ఏపీ బస్సు ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి..

ఏపీలోని మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో భారీ అగ్నిప్రమాదం సంభవించి 14 మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. మరో 22 మందికి గాయాలయ్యాయి. ఈ విషాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని పరిహారం ప్రకటించారు. "ఏపీలోని మార్కాపురం జిల్లాలో జరిగిన ప్రమాదం చాలా విషాదకరం. ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి" అని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (PMNRF) నుంచి రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) 'ఎక్స్'లో వెల్లడించింది.

# సజ్జల మాటలు వింటుంటే నవ్వొస్తోంది

అమరావతికి తమ పార్టీ మద్దతిస్తుందంటూ వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత హాస్యాస్పదంగా ఉన్నాయని, ఇది ఆ పార్టీకి ఒక ఆత్మహత్యా సదృశ్యమని ప్రభుత్వ విప్, టీడీపీ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తీవ్రంగా విమర్శించారు. గత ఐదేళ్లుగా అమరావతిని శ్మశానంతో పోల్చి, నిర్మాణాన్ని అడుగడుగునా అడ్డుకున్న వైసీపీ.. ఇటీవల ఎన్నికల్లో ప్రజలు కొట్టిన చెంపదెబ్బతో ఇప్పుడు దారిలోకి వస్తున్నట్లు నటిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. గురువారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధ్యక్ష పదవిలో లేని సజ్జల, ఒక విధానపరమైన నిర్ణయాన్ని ఎలా వెల్లడిస్తారని కాల్వ శ్రీనివాసులు ప్రశ్నించారు. అమరావతి విషయంలో వైసీపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ స్వయంగా అసెంబ్లీకి వచ్చి "మేం అమరావతికి మద్దతు ఇస్తున్నాం" అని సూటిగా, స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జగన్ మౌనం వీడనంత వరకు సజ్జల మాటలను ప్రజలు నమ్మరని అన్నారు. అమరావతి ద్రోహులు వైసీపీ నాయకులేనని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో రాజధాని నిర్మాణాన్ని అడ్డుకోవడమే కాకుండా, శాంతియుతంగా పోరాటం చేస్తున్న రైతులు, మహిళలపై వైసీపీ ప్రభుత్వం చేసిన దాడులను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని కాల్వ గుర్తుచేశారు. ఇప్పుడు మాట మార్చి చిలకపలుకులు పలికితే ప్రయోజనం ఉండదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థ నాయకత్వంలో, ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సహకారంతో అమరావతి నిర్మాణం నేడు శరవేగంగా సాగుతోందని,

ఇది చూసి వైసీపీ నేతలు ఈర్ష్య పడుతున్నారని వ్యాఖ్యానించారు. అమరావతిని నాశనం చేయాలని చూసినందుకే ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెప్పారని కాల్వ అన్నారు. సజ్జల ఎన్ని వంకర మాటలు మాట్లాడినా, రాబోయే రోజుల్లో ఆ పార్టీకి ప్రజలు రాజకీయ సమాధి కట్టడం ఖాయమని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో ఇప్పుడున్న సీట్లు కూడా గెలవడం కష్టమేనని జోస్యం చెప్పారు. అమరావతికి చేసిన అన్యాయానికి ప్రాయశ్చిత్తంగా వైసీపీ నాయకులు తమ తప్పులను ఒప్పుకుని, రాజధాని నిర్మాణానికి బేషరతుగా మద్దతు ప్రకటించాలని ఆయన స్పష్టం చేశారు.

# అన్ని రాష్ట్రాల సీఎంలతో నేడు మోదీ సమావేశం

: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ (గావీ వీశీసఱ) మార్చి 27న వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

**ఆ సీఎంలు దూరంగా..**

వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు (గూంంవఎశ్రీఎ జుశ్రీవష్ఱశీఅం) జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలున్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# అమరావతే శాశ్వత రాజధాని...

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పరిపాలన సంస్కరణలే లక్ష్యంగా సుదీర్ఘంగా చర్చించి అనేక అంశాలను ఆమోదిం చారు. అమరావతిని శాశ్వత రాజధానిగా సుస్థిరం చేసేలా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం, న్యాయవ్యవస్థను బలోపేతం చేస్తూ 96 కొత్త కోర్టులు, 1730 ఉద్యోగాలను సృష్టించడం, వడ్డెర సామాజిక వర్గానికి క్వారీల్లో రిజర్వేషన్లు, ఆస్తిపన్ను వడ్డీ మాఫీ వంటి సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు.

**అమరావతికే శాశ్వత రాజధాని హోదా!**

అమరావతి రాజధాని విషయంలో భవిష్యత్తులో ఎలాంటి మార్పులకు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని సెక్షన్ 5ను సవరించాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సవరణ ద్వారా సెక్షన్ 5(2)లో "ఎట్ అమరావతి" అనే పదాన్ని, అలాగే అమరావతి అంటే ఏపీసీఆర్‌డీఏ చట్టం కింద నోటిఫై చేసిన ప్రాంతం అని స్పష్టంగా చేర్చాలని ప్రతిపాదించారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో సృష్టించిన గందరగోళం పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. రాజకీయ కక్ష సాధింపులతో రాజధానిని మార్చే దుశ్చర్యలకు పాల్పడ కుండా, అమరావతిని శాశ్వత రాజధానిగా, ఆర్థిక శక్తిగా తీర్చిది ద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పార్థసారథి వివరించారు.

**న్యాయవ్యవస్థ బలోపేతం దిశగా కీలక అడుగు**

రాష్ట్రంలో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, ప్రజలకు సత్వర న్యాయం అందించే లక్ష్యంతో న్యాయవ్యవస్థను బలోపేతం చేసేందుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. హైకోర్టు ప్రతిపాదన మేరకు రాష్ట్రవ్యాప్తంగా 96 కొత్త కోర్టులను (అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్, సివిల్ జడ్జ్ కోర్టులు) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కోర్టుల నిర్వహణకు అవసరమైన 1,730 కొత్త పోస్టుల సృష్టికి కూడా ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రతి 10 లక్షల జనాభాకు 50 మంది న్యాయమూర్తులు ఉండాలనే నిబంధన, ఐదేళ్లకు మించి కేసులు పెండింగ్‌లో ఉండకూడదనే ఆదేశాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 2019లో ఒక్కో జడ్జిపై 963 కేసుల భారం ఉండగా, 2025 నాటికి అది 1,474 కేసులకు పెరిగిన విషయాన్ని ప్రభుత్వం ప్రస్తావించింది. ఈ 1,730 పోస్టులను త్వరలో విడుదల చేసే జాబ్ క్యాలెండర్‌లో చేర్చే అవకాశాలను పరిశీలించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

**వడ్డెరలకు చేయూత.. బీసీ వర్గాలకు ప్రోత్సాహం**

బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం, వడ్డెర సామాజిక వర్గానికి ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు చారిత్రక నిర్ణయం తీసుకుంది. వడ్డెర సంఘాలకు క్వారీ లీజులను ప్రాధాన్యత ప్రాతిపదికన కేటాయించడంతో పాటు, ప్రీమియం, సీనరేజ్ ఫీజులో 50% రాయితీ ఇవ్వడానికి రూపొందించిన మార్గదర్శకాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు క్వారీల్లో 15 శాతం వారికి రిజర్వ్ చేయనున్నారు. అనాదిగా మట్టి, రాతి పనులపై ఆధారపడి జీవిస్తున్న వారి వృత్తిని ప్రోత్సహించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని, అవసరమైతే వారికి పరికరాల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించేలా కూడా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారని మంత్రి పేర్కొన్నారు.

**సాగునీటి ప్రాజెక్టులకు నిధులు.. కీలక అనుమతులు**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై ప్రభుత్వం దృష్టి సారించింది. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ప్రాజెక్టు ఫేజ్-1లో మిగిలిపోయిన పనులను పూర్తి చేయడానికి, పొంగనూరు బ్రాంచ్ కెనాల్ నిర్మాణంలో పెరిగిన అంచనా వ్యయానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లాలోని గురు రాఘవేంద్ర ప్రాజెక్ట్ కింద 7 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల నిర్వహణకు రూ.4.40 కోట్లు మంజూరు చేసింది. పోలవరం నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కోసం భూసేకరణలో భాగంగా భూమి ధరను ఎకరాకు రూ.4.20 లక్షలకు పెంచారు. దీనివల్ల రైతులకు ఎకరాకు రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు పరిహారం అందనుంది. ఇందుకోసం రూ.565 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు.

**ఇంధన రంగంలో భారీ సంస్కరణలు, భూ కేటాయింపులు**

ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించే లక్ష్యంతో క్యాబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో పైపుడ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించింది. దీపం పథకం కింద ఇచ్చే రూ.2,400 సబ్సిడీని పీఎన్‌జీ కనెక్షన్ తీసుకున్న వారికి కూడా డీబీటీ ద్వారా ఆరు వాయిదాల్లో అందించనున్నారు. నంద్యాల జిల్లాలో విండ్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఎకోరియన్ ఎనర్జీ సంస్థకు ప్రభుత్వ భూములను లీజుకు కేటాయించారు. అలాగే కడప, కర్నూలు జిల్లాల్లో 1000 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ పార్కుల ఏర్పాటుకు భూ కేటాయింపులకు ఆమోదం తెలిపారు.

**ఆస్తిపన్ను వడ్డీ మాఫీ.. కోచింగ్ సెంటర్లపై నియంత్రణ**

ప్రజలకు ఊరట కల్గిస్తూ పురపాలక, నగరపాలక సంస్థల పరిధిలో ఆస్తిపన్ను బకాయిలపై పేరుకుపోయిన వడ్డీని ఒకేసారి మాఫీ చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇది వర్తిస్తుంది. దీనివల్ల 123 మున్సిపాలిటీల్లో రూ.2,409 కోట్ల బకాయిల వసూలు సులభతరం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.
మరోవైపు, విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని "ఆంధ్రప్రదేశ్ కోచింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ (రెగ్యులేషన్ అండ్ కంట్రోల్) రూల్స్-2026" ముసాయిదాకు ఆమోదం తెలిపారు. దీని ప్రకారం అన్ని కోచింగ్ సెంటర్లు తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలి, కనీస మౌలిక సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు పాటించాలి, విద్యార్థులకు కౌన్సిలింగ్ సేవలు అందించాలి. ఇవే కాకుండా ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ భవన నిర్మాణానికి అనుమతి, పలు చోట్ల భూ కేటాయింపులు వంటి ఇతర నిర్ణయాలను కూడా మంత్రిమండలి ఆమోదించింది.

## అమరావతికి చట్టబద్ధత కల్పించేలా ఏపీ క్యాబినెట్ తీర్మానం

- మొదటి పేజి తరువాయి

ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీకి 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి అనుమతి మంజూరు చేశారు. వీటితో పాటు, ఖనిజ లీజుల కేటాయింపులో వడ్డెర సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని నిర్ణయించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసే ప్రతిపాదనకు, కుప్పం బాలికల పాఠశాలలో కొత్త పోస్టుల మంజూరుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## ప్రపంచంలో మోస్ట్ పాప్యులర్ నేతగా ప్రధాని మోదీ... పొంగిపోతున్న బీజేపీ నేతలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మరోసారి నిలిచారు. అమెరికాకు చెందిన ప్రముఖ డేటా అనలిటిక్స్ సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్' నిర్వహించిన సర్వేలో ఆయన 68 శాతం అప్రూవల్ రేటింగ్‌తో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. మార్చి 2 నుంచి 8వ తేదీ మధ్య ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వే ఫలితాలను బీజేపీ నేతలు స్వాగతిస్తూ, ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. ఈ విషయంపై ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య స్పందిస్తూ, "ప్రధాని మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచే ఉత్తమ నేత. ఇప్పుడు ప్రధానిగా ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా కొనసాగుతున్నారు. కేవలం సర్వేల ఆధారంగానే కాకుండా, ఆయన జీవితాంతం చేసిన సేవ వల్లే ఈ గుర్తింపు లభించింది" అని అన్నారు. యూపీ మంత్రి డానిష్ ఆజాద్ అన్సారీ మాట్లాడుతూ, "మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధిలో కొత్త శిఖరాలను అందుకుంది. ప్రపంచ పురోగతిలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని నిరూపించాం. ఆయన నాయకత్వం వల్లే ప్రపంచ దేశాలతో మన సంబంధాలు బలపడ్డాయి" అని వివరించారు. ఇదే అభిప్రాయాన్ని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్, మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ కూడా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధ నాయకుడని, ఆయన పనితీరు దేశానికి గర్వకారణమని వారు కొనియాడారు. ఈ ఘనత సాధించినందుకు ప్రధాని మోదీకి దేశం తరఫున అభినందనలు తెలిపారు.

## రామరాజ్య స్థాపనకు మన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి

- మొదటి పేజి తరువాయి

ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. శ్రీరామచంద్రమూర్తి చూపిన బాటలో పయనిస్తూ, ఆయన సుగుణాలతో ప్రతి ఒక్కరూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ, వారి కుటుంబ సభ్యులకు ఆ శ్రీరాముడి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు.

## సీఎంపై వ్యాఖ్యలు: జోగి రమేశ్‌కు పోలీసుల నోటీసులు

- మొదటి పేజి తరువాయి

భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేయడం తెలిసిందే. ఈ మేరకు ఆయనకు నోటీసులు జారీ చేసి, వారం రోజుల్లోగా విచారణకు హాజరు కావాలని ఆదేశించారు.
వివరాల్లోకి వెళితే, ఫిబ్రవరి 2వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలపై ఈ కేసు నమోదైంది. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన భట్టిప్రోలు పోలీసులు, తాజాగా విచారణ ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగానే ఆయనకు నోటీసులు పంపారు. కాగా, జోగి రమేశ్‌పై గత నెలలో కూడా మరో కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడం, జన సమూహాన్ని ప్రోత్సహించడం వంటి ఆరోపణలపై సెక్షన్ 30 యాక్ట్ కింద ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఇరాన్‌తో యుద్ధం విషయంలో నాటో దేశాల తీరుపై ట్రంప్ ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

ఇరాన్ మిలిటరీ పరంగా ఇప్పటికే తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. ఈ దశలో కూడా అమెరికాకు నాటో దేశాల నుంచి ఎలాంటి సహకారం లభించడం లేదని వాపోయారు. వాస్తవానికి ఇప్పటి పరిస్థితుల్లో నాటో దేశాల నుంచి తమకు ఎలాంటి సహకారం అవసరం లేదని ట్రంప్ పేర్కొన్నారు. కానీ ఇలాంటి కీలకమైన సమయాల్లో వారు ప్రవర్తించిన తీరును ఎప్పటికీ మరిచిపోబోమని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌తో యుద్ధానికి ట్రంప్ ఐదురోజుల పాటు విరామం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇరాన్‌తో చర్చల ఫలితాన్ని బట్టి తదుపరి నిర్ణయం ఉంటుందని తెలిపారు.

## రూ 9 లక్షలతో ముఖద్వారం.. సీతానగరంలో భక్తుల హర్షం

**సీతానగరం, పెన్ పవర్, మార్చి26:**సీతానగరం గ్రామదేవత మావుళ్ళమ్మ జాతర వైభవంగా ముగిసింది. అమ్మవారి అత్తింటి వారైనా మట్టా రాము కుమారులు రూ. 9 లక్షల రూపాయల వ్యయంతో బస్టాండ్ వద్ద ముఖద్వారం ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. గురువారం ఆలయ కమిటీతో కలిసి వారు ముఖద్వారం నిర్మాణానికి సంకల్పం చేశారు. భక్తుల సౌకర్యార్థం వారు చేస్తున్న ఈ సాయం పై గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.




పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి - ఎస్సై పృధ్వి యాదవ్



**వై రామవరం, పెన్ పవర్,మార్చి 26:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వై రామవరం ఎస్సై పృధ్వి యాదవ్ గురువారం సాయంత్రం దేవరమడుగులలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడకుండా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఉన్న యువతను నేరగాళ్లు టార్గెట్ చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా గంజాయి రాష్ట్రములో పండించకపోయినా, పక్కనే ఉన్న ఒరిస్సా నుండి వివిధ మార్గాల గుండా వస్తుందని, దాని రవాణాకు యువతను ఉపయోగించుకుంటున్నారని, అసలు రవాణా దారులు తప్పుకొని అమాయకులను బలి చేస్తున్నారని అన్నారు. ఇటువంటి నేరాలకు పాల్పడవద్దని సూచించారు. ఈమధ్య చవిటి దెబ్బలు గ్రామంలో 50 కేజీలు గంజాయి పట్టుబడింది అని అన్నారు. డబ్బులు ఊరికే రావు అనే లాజిక్ ను ప్రతి ఒక్కరు గమనించాలని సూచించారు. ఫోన్లో వచ్చే ఓటీపీలు, పాన్ కార్డ్ బ్యాంక్ అకౌంట్ నెంబర్లు అపరిచేత వ్యక్తులకు తెలియజేయరాదని అన్నారు. అనంతరం చవిటి దిబ్బల సెంటర్లో వాహనాలు తనిఖీ నిర్వహించారు.



## దైవం మానవ రూపంలో అవతరించిన మహా పర్వదినం శ్రీరామనవమి

**ఆధ్యాత్మికవేత్త ఉంగరాల ఆదివిష్ణు**

**గోకవరం పెన్ పవర్ మార్చి 27:--** త్రేతా యుగములో రావణాసురుడు అనే రాక్షసుడు వర గర్వితుడై సాధువులను సజ్జనులను దేవతలను బాధిస్తున్న పరిస్థితులలో, దేవ,దానవ ,గరుడ , గంధర్వ ,కిన్నెర, కింపురుస ,యక్ష, రాక్షసాధులచే మరణం లేకుండా వరం పొంది లోకకంతకుడిగా తయారైన రావణుడు వరములు పొందినప్పుడు మానవుడు బలహీనుడని బావించి మానవుడిచే మరణం లేకుండా వరం కోరుకోలేదు మానవుడు బలహీనుడు అని భావించాడు దేవతలందరూ శ్రీహరిని ప్రార్థించగా శ్రీమన్నారాయణుడు వసంత రుతువు చైత్రమాసము శుక్లపక్షము నవమి తిథి పునర్వసు నక్షత్రము అభిజిత్తు లగ్నము నందు దశరథ మహారాజు భార్య అయినటువంటి కౌసల్యమాత గర్భాన జన్మించిన మహా పర్వదినమే శ్రీరామనవమి.శ్రీరాముని అవతారము పరిపూర్ణ అవతారము ఆదర్శ పురుషుడిగా, ఆదర్శ పాలకుడిగా, ఆదర్శవంతమైన భర్తగా, ఆదర్శవంతమైన కొడుకుగా, ఆదర్శవంతమైన సోదరుడిగా, ఆదర్శవంతమైన స్నేహితుడిగా, మానవుడు ఎలా



జీవించాలో ఆచరించి చూపించిన పరిపూర్ణ అవతారమే శ్రీరామ అవతారము అని ప్రవచనకర్త ఉంగరాల ఆది విష్ణు తెలిపారు



భీమవరం కొత్త బస్టాండ్ సమీపాన ఉన్న బ్రహ్మసూత్ర శివాలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా స్వామివారికి దీపాలతో అలంకారం

# చింతూరు సిహెచ్‌సీపై ఆకస్మిక తనిఖీ





**చింతూరు, పెన్ పవర్ మార్చి 26:**జిల్లా హాస్పిటల్ సేవల సమన్వయకర్త (డీసీహెచ్ఎస్) డా. నీలవేణి చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సీ)ను ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అన్ని వార్డులను పరిశీలించి, పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న సేవలు, నిర్వహణ పరిస్థితులను సమీక్షించారు. స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సీయూ)ను సందర్శించి, అక్కడ నిర్వహణ బాగుందని సిబ్బందిని అభినందించారు. అనంతరం డయాలిసిస్ కేంద్రాన్ని తనిఖీ చేసి, చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆసుపత్రి సేవలపై రోగులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. పర్యటనలో భాగంగా అన్ని వైద్య పరికరాలను తనిఖీ చేయగా, అవి సక్రమంగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఆసుపత్రి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన డీసీహెచ్ఎస్, వైద్యులు, సిబ్బంది కృషిని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా నాణ్యమైన సేవలు అందిస్తూ, రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా. ఎం.వి. కోటిరెడ్డి, డా. రమణరావు (గైనిక్), డా. భరద్వాజ్, డా. స్పందన, డా. రామలక్ష్మీనారాయణ (ఎస్ఎన్‌సీయూ మెడికల్ ఆఫీసర్), హెడ్ నర్స్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# గంగవరంలో పంచాయతీ ప్రత్యేక అధికారులు వీరే

**గంగవరం, పెన్ పవర్, మార్చి 26:**ఏప్రిల్ 2వ తేదీతో సర్పంచుల పదవీకాలం ముగియడం వల్ల పంచాయతీలకు ప్రత్యేక అధికారుల పాలన తీసుకొస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పుత్రోల జారీ చేశారు. జగ్గంపాలెం జిఎం పాలెం పంచాయతీలకు తాసిల్దార్ శ్రీనివాసరావు, గంగవరం ఆమదాల బంధ పంచాయతీలకు ఎంపీడీవో లక్ష్మణరావు, బైనపల్లి కొత్తాడ నెల్లిపూడి సూరంపాలెం పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో నర్సింగరావు, పిడతమామిడి పంచాయతీకి సిడిపిఓ సుచరిత ఆదిలక్ష్మి, దొరమామిడి లక్కకొండ పంచాయతీలకు మండల వ్యవసాయ అధికారి కె విశ్వనాథ్ జడేరు మోహనాపురం పంచాయతీలకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, పంద్రప్రోలు బొల్లేరు పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో గోపన్న దొర మర్రిపాలెం ఎండపల్లి పంచాయతీలకు పంచాయతీరాజ్ ఏఈ రవితేజలను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 26:** ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్)ను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలపై పరిశీలించారు.

సిటీ స్కాన్ రిపోర్టులు ఆలస్యంగా అందుతుడం గమనించిన కలెక్టర్, రోగులకు ఇబ్బంది కలగకుండా పరీక్షలు నిర్వహించి అదే రోజున రిపోర్టులు అందించేలా తక్షణ చర్యలు చేపట్టాలని వైద్య అధికారులను ఆదేశించారు.

జీజీహెచ్ క్యాజువాలిటీ భవనంలో లిఫ్ట్ లేకపోవడంతో రోగులు, వృద్ధులు అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి రాగా, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా లిఫ్ట్ ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతామని అధికారులు కలెక్టర్ కు తెలిపారు, రోగులకు వివరాలను తెలియజేసే విధంగా వైద్యులు సిబ్బంది పనిచేయాలని జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు.

రోగులకు అనవసరంగా తిరగాల్సిన పరిస్థితులు లేకుండా చూడాలని సూచించారు.ఆసుపత్రి సిబ్బంది రోగులతో మరింత మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. పేషెంట్ ఫీడ్‌బ్యాక్ సిస్టమ్‌ను బలోపేతం చేసి, రోగుల ఫిర్యాదులను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని, ఆసుపత్రి సేవల నాణ్యతను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా కెనడి , వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పిఎం జన్ మన్ లో కొండ రెడ్లకు మంజూరైన ఇండ్లకు స్ట్రక్చర్ ప్లాన్ లేదు అంటున్నా హౌసింగ్ ఇంజనీర్లు





**వై రామవరం, పెన్ పవర్,మార్చి 26 :** ప్రధానమంత్రి జన్ మన్ ద్వారా గిరిజన కొండ రెడ్లకు మంజూరైన హౌసింగ్ లకు ఏ విధమైన స్ట్రక్చర్ ప్లాన్ లేదని హౌసింగ్ ఇంజనీర్లు అంటున్నారు.
ఆదివాసీలలో కొండరెడ్లు బాగా వెనుకబడి ఉన్నారని, వారిని అభివృద్ధి చేయాలనే ధ్యేయంతో కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మన్ ద్వారా హౌసింగ్ కాలనీలు మంజూరు చేయడం జరిగిందని అంటున్నారు. ఈ పథకం ద్వారా మంజూరైన ఇండ్లకు ఏ విధమైన స్ట్రక్చర్ ప్లాన్ లేదని లబ్ధిదారుని ఇష్టం వచ్చినట్లు కట్టుకోవచ్చు అని హౌసింగ్ అధికారులు సమాచార హక్కు చట్టం ద్వారా తెలియజేశారు. హౌసింగ్ అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాసి రకం మెటీరియల్ తో కాలనీల నిర్మాణం చేపట్టు చున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్క హౌసింగ్ కాలనీకు రెండు లక్షల 29 వేల రూపాయలుగా దఫ దఫాలుగా మంజూరు చేస్తున్నారని తెలిపారు. మొదటి దఫా కాంట్రాక్టర్లకు 70 వేల రూపాయలు లబ్ధిదారు పేరున జియో టాకింగ్ చేసిన వెంటనే మంజూరు చేశారని అన్నారు. తదుపరి లెంటల్ లెవెల్ వరకు 90 వేల రూపాయలు, స్లాబ్ వేసిన తరువాత 40,000 మంజూరు చేస్తున్నారని తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణానికి 29 వేల రూపాయలు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేస్తారని లబ్ధిదారులు అంటున్నారు. మరుగుదొడ్ల నిర్మాణం అసలే చేపట్టలేదని అంటున్నారు. మండలంలో నేటి వరకు పిఎం జన్ మన్ లో పూర్తిస్థాయిలో ఒక్క ఇంటి నిర్మాణం కూడా పూర్తి కాలేదని స్థానికులు అంటున్నారు. అదేవిధంగా ఒక్కొక్క లబ్ధిదారుల దగ్గర అదనంగా నగదు కాంట్రాక్టర్ వసూలు చేసినట్లు తెలిసింది. ఒక్కొక్క లబ్ధిదారునికి లక్ష రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని అధికారులు చెప్పడంతో కాంట్రాక్టర్లు ఇళ్ల నిర్మాణం జోలికి పోలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి హౌసింగ్ నిర్మాణాలను పూర్తి చేయాలని లబ్ధిదారులు కోరుచున్నారు.

## శిక్షణ ఇచ్చారు... లబ్ది మరిచారు

- 140 మంది ఎదురుచూపు



**సీతానగరం, పెన్ పవర్, మార్చి 26:** మహిళలు స్వయం ఉపాధి పొందేలా మూడు నెలల పాటు కుట్టు శిక్షణ ఇచ్చినా.. ఆ తరువాత కల్పించాల్సిన లబ్ధి అందకపోవడంతో వందలాదిమంది నెలలుగా నిరీక్షిస్తున్నారు. బీసీ కార్పొరేషన్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలు స్వయం ఉపాధి పొందితే ఆర్థికంగా వృద్ధి చెందాలని కూటమి ప్రభుత్వం ఆశయం నీరుగారుతోంది. అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చారు రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఒక బ్యాచ్ ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు వరకు మరో బ్యాచ్ చోప్పున రెండు విడతలుగా శిక్షణ కొనసాగించారు. కేవలం కుట్టు పనులే కాకుండా ప్రస్తుత ట్రెండ్ కు అనుగుణంగా డిజైనర్ దుస్తులు తయారీ పై నిపుణులతో అవగాహన కల్పించారు. ఆధునిక యంత్రాల పైన సాధన చేయించారు. సీతానగరం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ 140 మందికి శిక్షణ వరకు పక్కాగా జరిగిన ఆ తర్వాత అందజేయవలసిన యంత్రాలు ఇప్పటికే ఇవ్వలేదు. ఇంటి వద్ద దుస్తులు కుట్టుకుంటూ ఉపాధి పొందాలన్న వారు తీవ్ర నిరాశకు గురయ్యారు. వీళ్ళందరూకి కుట్టు మిషన్లు ఇస్తారని ఆశగా ఎదురు చూస్తూ ఉన్నారు.

## పాత్రికేయుల మెగా ఉచిత వైద్య శిబిరంలో 233 మందికి వైద్య పరీక్షలు





**రాజమహేంద్రవరం పెన్ పవర్, మార్చి 26:** జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన లభించిందనీ, 233 మంది పాత్రికేయులు, వారి కుటుంబ సభ్యులు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. వైద్య శిబిరం స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి, ఐఎంఏతో పాటు పలు ప్రైవేట్ ఆసుపత్రుల వైద్య నిపుణులు పాల్గొని సేవలందించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ సమాజానికి సేవలు చేసే పాత్రికేయులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసిందన్నారు. బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ వంటి సాధారణ పరీక్షలతో పాటు కార్డియాలజీ, గైనకాలజీ, ఈఎన్టీ, ఆర్థోపెడిక్, కంటి, దంత వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. మమోగ్రఫీ, డిజిటల్ ఎక్స్‌రే, ఈసీజీ, అల్ట్రాసౌండ్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. వైద్య సిబ్బంది అందించిన సేవలను కలెక్టర్ అభినందించారు.
ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, పాత్రికేయులకు ప్రభుత్వం ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. తాను కంటి పరీక్షలు చేయించుకున్నారు.
సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, పాత్రికేయులతో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం మంచి పరిణామమన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కే. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ 233 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. విభాగాల వారీగా జనరల్ మెడిసిన్ 147, గైనకాలజీ 22, ఆర్థోపెడిక్ 14, డెంటల్ 10, కంటి పరీక్షలు 23, గుండె 11, చర్మ వ్యాధి 6, ఈఎన్టీ 3 కేసులు, మమో గ్రాఫీ 16, అల్ట్రాసౌండ్ 57 కి పరీక్షలు నిర్వహించామన్నారు. 27 మందిని మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య సేవా సమన్వయకర్త పి. ప్రియాంక, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. లక్ష్మీనారాయణ, 50 మంది వివిధ ఆసుపత్రుల వైద్యులు, 150 మంది వైద్య, ఆశా, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో 28,29 తేదీల్లో గిరిజన సంక్షేమ కమిషన్ సభ్యులు పర్యటన

**- జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 26:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యులు కె. మల్లేశ్వరరావు, కె. లక్ష్మి లు మార్చి 28, 29 తేదీలలో తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి గురువారం తెలిపారు. 28వ తేదీ ఉదయం కె. మల్లేశ్వరరావు విశాఖపట్నం నుండి జన్మభూమి ఎక్స్‌ప్రెస్ లో రాజమండ్రి చేరుకుంటారు. రైల్వే స్టేషన్ నుంచి బొమ్మూరు ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చేరుకుంటారు. కె. లక్ష్మి పోలవరం నుండి రోడ్డు మార్గంలో పాఠశాలకు చేరుకుంటారు.
తదుపరి కార్యక్రమంలో ఉదయం 10.30కు మహిళా ప్రత్యేక జైలు, సెంట్రల్ జైలును సందర్శించి ఖైదీలతో చర్చలు జరిపి సమస్యలను తెలుసుకొని పరిష్కార చర్యలు సూచిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1.10 నుండి 02.00 గంటల వరకు ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో పీఎంఎస్ కళాశాల బాలికల హాస్టల్-1 సందర్శన, విద్యార్థులతో మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొంటారు. ఆర్,బీ అతిథి గృహానికి చేరుకుని బస చేస్తారు. సాయంత్రం కోవ్వూరు పీఎంఎస్ కళాశాల (బాలికలు)ను సందర్శించి రాత్రికి ఆర్,బీ అతిథి గృహంలో నివసిస్తారు. 29వ తేదీ న హాస్టల్-2 కు పీఎంఎస్ బాలికల హాస్టల్-2 సందర్శన, భోజనంలో పాల్గొని, హాస్టల్-2, 3 లను పరిశీలించి తిరిగి ఆర్,బీ అతిథి గృహానికి చేరుకుంటారు.
కె. లక్ష్మి పోలవరం బయలుదేరగా, కె. మల్లేశ్వరరావు విశాఖపట్నం బయలుదేరీ వెళ్ళడం జరుగుతుందన్నారు ..

## పేద విద్యార్థులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి ఉపకార వేతనాలు పంపిణీ



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, మార్చి 26:** దాతలు కల్పించిన అవకాశాలు సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయి చేరుకోవాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. చందసత్రంలో సత్రం ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ జరిగింది. చందసత్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు కారణంగా చదువు మధ్యలో ఆపేయకుండా ఇలాంటి ఉపకార వేతనాలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. తలరాతలు మార్చే శక్తి కేవలం చదువుకే ఉందని, ఆస్తులు, సంపదలు లేకపోయినా చదువు ఉంటే మనిషి ఎక్కడికైనా వెళ్లగలడని, పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో ప్రతిభ ఉందని, ప్రోత్సాహం ఇస్తే వారు పెద్ద స్థాయిలకు చేరుకుంటారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను చదువులో ప్రోత్సహించాలని వారి చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. సమాజంలో ఉన్న దాతలు, సేవా సంస్థలు పేద విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుకు రావాలని, విద్యకు సహాయం చేయడం ఒక కుటుంబాన్నే కాదు, ఒక తరం భవిష్యత్తును మార్చినట్టేనని అన్నారు. భవిష్యత్తులో సేవలు మరిన్ని నిర్వహించాలని సత్రం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, జిల్లా దేవదాయ శాఖ అధికారి ఈ.వి సుబ్బారావు, సత్రం కార్యనిర్వహణా ధికారిని వి శ్రీకృష్ణ దేవి, సిబ్బంది, సత్రం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఎగుమతుల దిశగా నర్సరీ లు ముందడుగు వేయాలి

- నర్సరీ రైతులకు కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 26:** అందమైన పూలు, అలంకరణ మొక్కలకు ప్రఖ్యాతి గడించిన కడియం నర్సరీ రైతులు అంతర్జాతీయ అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు.
గురువారం కడియంలో నిర్వహించిన "కడియం నర్సరీల నుండి ఎగుమతికి గల అవకాశాలు, వ్యూహాలపై వర్క్‌షాప్" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కడియం నర్సరీలకు జాతీయ స్థాయిలో బ్రాండ్ ఇమేజ్ ఉన్నప్పటికీ, అంతర్జాతీయ స్థాయిలో విస్తరణకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఎగుమతుల దిశగా మరింత చొరవ చూపాలని రైతులకు సూచించారు. కడియం నుంచి తక్కువ స్థాయిలో ఎగుమతులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అవగాహన లేకపోవడం వల్లనే రైతులు అంతర్జాతీయ అవకాశాలను పూర్తిగా వినియోగించుకో లేకపోతున్నారని తెలిపారు.
కేవలం 10 సంస్థలు మాత్రమే ఎగుమతి లైసెన్సులు కలిగి ఉన్నాయని, ఈ సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు.
నర్సరీ రైతులు గ్లోబల్ మార్కెట్లను లక్ష్యంగా చేసుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, ప్రభుత్వం సహాయ సహకారాలు అందించేం దుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు, నర్సరీ రైతులు , ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈనెల 30 న నిర్బంధ వాహనములకు బహిరంగ వేలం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 26:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జిల్లా రవాణాశాఖాధికారి, ఆధ్వర్యం లో వాహనములకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ బుధవారం తెలియ చేశారు.
ఈనెల 30న ఉదయం 10.00 గంటలకు జిల్లా రవాణాశాఖాధికారి కార్యాలయం సీజర్ యార్డ్ లో , ఏపీఎస్ఆర్‌ఎసి డిపో లో , గోకవరం డిపోలలో నిర్బంధ వాహనములకు బహిరంగ వేలం జిల్లా రవాణాశా ఖాధికారి కార్యాలయంలో వేలం నిర్వహించనునున్నట్లు తెలిపారు.
నిడదవోలు కొవ్వూరు ప్రాంతాల వాహనముల బహిరంగ వేలం నిడదవోలు ఆర్ టి సి డిపోలో మధ్యాహ్నం 2.00 గంటలకు నిర్వహించనున్నట్లుతెలిపారు..
టాక్స్ బకాయిలు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు, పర్మిట్లు, అపరాధ రుసుములు చెల్లించకపోవడం , సరైన రికార్డులు లేకపోవడం వంటి కారణాలతో 38 వాహనములు ఉన్నాయన్నారు. ఆసక్తి గల వారు వేలానికి రెండు రోజుల ముందుగా ఆయా ప్రదేశాలలో వాహనాలను పరిశీలించవచ్చునన్నారు.
వేలం రోజున ధరావత్తు నిమిత్తం రూ. 2,200/- నగదు చెల్లించవలెను.
లి వేలంలో వాహనం పొందిన అభ్యర్థి అదే రోజున పూర్తి మొత్తాన్ని చెల్లించాలన్నారు.
జి.ఎస్.టి. తప్పనిసరిగా చెల్లించాలని,రద్దు వాహనాలకు రికార్డులు ఇవ్వరని తెలిపారు..

## సమాజ సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి



**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు**

**రాజమహేంద్రవరం , పెన్ పవర్ మార్చి 26 :** సమాజ సేవ చేసేందుకు బాధ్యత కల పౌరులు ముందుకు రావాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నర్సీపట్నం మండలం రావికవతంలోని పీహెచ్‌సీలో వైద్యురాలిగా పని చేసి రిటైర్డ్ అయిన వేమన కళావతి పేదలకు సహాయం చేయాలన్న ఉద్దేశంతో రూ. 5 లక్షలు కేటాయించారు. ఆ చెక్కును గురువారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు ఆయన కార్యాలయంలో ఏపీపీ నామా సత్యనారాయణతో కలిసి అందచేశారు. చెక్కు తీసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నగర పాలక సంస్థ పీ4 విభాగం వారికి అందించి పాఠశాలల్లో అభి వృద్ధి పనులకు వినియోగంచాలని సూచించారు.

## హిందీ ప్రసార సభ పరీక్షలో గురుకులం విద్యార్థుల ప్రభంజనం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత

**అభినందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 26.** దక్షిణ భారత హిందీ ప్రచార సభ పరీక్షలో గురుకులం పాఠశాలకు చెందిన 163 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ భీమడోలు రాజారావు తెలిపారు గురువారం పెదతాడేపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజారావు మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి హిందీ ప్రసార సభ పరీక్షకు 163 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు హాజరైన 1603 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రాథమిక లో 06 గురు , మాధ్యమికలో78 మంది, రాష్ట్ర లో 47 మంది, ప్రవేశికలో 32 మంది విద్యార్థులు విజయం సాధించారని తెలిపాడు నేటి పోటీ ప్రపంచంలో జాతీయస్థాయిలో విజయం సాధించాలంటే తెలుగు ఇంగ్లీష్ తో పాటు హిందువుల కూడా ప్రావిణ్యం సాధించాలని అన్నారు కృషి పట్టుదల ఉంటే విజయం సాధ్యమవుతుందని అన్నారు విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో నైపుణ్య అభివృద్ధిని పెంపొందించుకోవాలని కోరారు. ప్రాథమిక హిందీ పరీక్షలో 6 వ తరగతి చెందిన పి . సంతోష్ కుమార్, మాధ్యమిక పరీక్షలో ఏడవ తరగతి చెందిన కె ఆకాష్, రాష్ట్ర పరీక్షలు తొమ్మిదో తరగతి చెందిన సిహెచ్ వరుణ్ లక్ష్మణ్, ప్రవేశిక పరీక్షలు 9వ తరగతి చెందిన ఎం గౌతం బాబు అత్యధిక మార్కులు సాధించారు, హిందీ ప్రచార సభ పరీక్షల్లో ఘనవిజయం సాధించిన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అభినందించారు. అలాగే వైస్ ప్రిన్సిపల్ బి. ప్రతాప్, హిందీ ఉపాధ్యాయులు ఎం. వి.బాలాజీ తో పాటు సిబ్బంది ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించారు.



## రౌతు పండు జీవితం నేటి యువతకు ఆదర్శం.

- జగ్గంపేట కాంగ్రెస్ ఇంచార్జ్ మరోతి శివ గణేష్





**గోకవరం పెన్ పవర్ మార్చి 27:**--ది గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రౌతుపండు జీవితం యువతకు ఆదర్శమని జగంపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ అన్నారు. గురువారం గోకవరం లోని రౌతు పండు ఇంటికి వెళ్లి పండు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు హర్పించి సంతాపం తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు పండు కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా పండుతో ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు. జర్నలిస్టుగానే కాకుండా, మంచి ఆదర్శ భావాలు ఉన్న వ్యక్తిగా పండు మెలిగే వారని, ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ పరిష్కార మార్గాలను సూచించేవారన్నారని మరోతు శివగణేష్ అన్నారు. అయన వెంట పండు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ కొండా శ్రీను, జగ్గంపేట బ్లాక్ టు అధ్యక్షులు బొల్లం బాపిరాజు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు గంప కొండబాబు యాదవ్, గోకవరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎగుపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పరిశోధనా పత్రాల గుర్తింపునకు కొలమానం స్కోపస్ డేటాబేస్

- ఎల్సేవియర్ కస్టమర్ సక్సెస్ మేనేజర్ శివాలిక వర్మ





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 26:**నాణ్యమైన పరిశోధనా పత్రాల గుర్తింపునకు కొలమానం స్కోపస్ డేటాబేస్ అని
ఎల్సేవియర్ కస్టమర్ సక్సెస్ మేనేజర్ శివాలిక వర్మ తెలిపారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్ర ప్రదేశ్ (ఏపీ నిట్)లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ ఆధ్వర్యంలో ఎల్సేవియర్ సహకారంతో పరిశోధన డేటాబేస్ స్కోపస్, ప్రాముఖ్యత అనే అంశంపై గురువారం పరిశోధకులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ చైర్మన్ ఆచార్యులు డాక్టర్ కార్తికేయ శర్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి శివాలిక వర్మ మాట్లాడుతూ పరిశోధనా ప్రపంచంలో స్కోపస్ అనేది ఒక ప్రామాణికమైన గుర్తింపు, నాణ్యతకు సంకేతంగా నిలుస్తుందని చెప్పారు. పరిశోధకులు తమ పరిశోధన పనితీరును మరింత మెరుగుపరుచుకుని నాణ్యమైన పరిశోధనలు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. పరిశోధనా పత్రాన్ని సమర్పించే ముందు సరైన జర్నల్స్ ను ఎంపిక చేసుకోవాలన్నారు. జర్నల్స్ నాణ్యతను అంచనా వేయడానికి ఉపయోగించే
ఇంపాక్ట్ ఫ్యాక్టర్, సోర్స్ నార్మలైజ్డ్ పర్ పేపర్, ఫీల్డ్ వెయిటెడ్ సైటేషన్ ఇంఫాక్ట్ వంటి సూచికలు పరిశోధకులు సరైన జర్నల్స్ ఎంపికకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. స్కోపస్ ను
సమర్థవంతంగా ఉపయోగించే విధానాల గురించి వివరించారు. ముఖ్యంగా సమగ్ర మరియు సమర్థవంతమైన లిటరేచర్ సర్వే నిర్వహించడానికి ఉపయోగపడే శోధన పద్ధతులను ప్రదర్శించారు. సరైన కీలక పదాలను ఉపయోగించి వ్యాసాలను ఎలా శోధించాలి, ఫలితాలను ఎలా వడపోయాలి, హై ఇంపాక్ట్ జర్నల్స్‌ను ఎలా గుర్తించాలి వంటి అంశాలతో పాటు రచయితల ప్రొఫైల్స్‌ను ఎలా విశ్లేషించాలి, వారి పరిశోధనా కృషిని ఎలా అంచనా వేయాలి, ప్రముఖ పరిశోధకులను ఎలా గుర్తించాలి వంటి విషయాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయ చైర్మన్ ఆచార్యులు కార్తికేయ శర్మ మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పరిశోధకుల సందేహాలను నివృత్తి చేశారు. శివాలిక వర్మను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ జిబి వీరేష్ కుమార్, డాక్టర్ రాజేశ్వరరెడ్డి, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ గొర్రె, డాక్టర్ సంతోష్ బెహరా, అసిస్టెంట్ లైబ్రేరియన్ కమల మహంతి, సూపరింటెండెంట్ గోపాల కృష్ణతోపాటు 90 మంది పరిశోధకులు పాల్గొన్నారు.


## గూడెం పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తాం:ఎమ్మెల్యే బొలిశెట్టి.



అభివృద్ధి పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 26:** పట్టణంలో అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు రూపొందించామని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వవిప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. అందులో భాగంగా ఈతకొలను, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధి, ఇండోర్ స్టేడియం తదితర నిర్మాణాలు చేపట్టామని అన్నారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యేతో కలిసి జాయింట్ కలెక్టర్ పి. రాహుల్ కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014లో తాను మునిసిపల్ చైర్మన్ గా ఉన్న సమయంలో,కాలువలో ఈతకు వెళ్లిన బాలురు మృతి చెందారని, ఈ సంఘటనతో గూడెంలో ఈతకొలను నిర్మించాలని సంకల్పించామన్నారు. పనులు ప్రారంభించామని, ఎన్నికలు రావడంతో మధ్యలో నిలిచిపోయాయని అన్నారు. అనంతరం వచ్చిన వైసిపి ప్రభుత్వం ఈ అభివృద్ధి పనులను పట్టించుకోకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే తిరిగి పనులను ప్రారంభించి పూర్తి చేశామన్నారు. ఈతకొలను, క్రీడా మైదానం, ఇండోర్ స్టేడియం అభివృద్ధి పనులు పి 4 విధానంలో చేపట్టామనితెలిపారు. ఈ పనులను కాంట్రాక్టర్లు శివ, అనిల్ సేవాభావంతో చేశారని అభినందించారు. ఈతకొలను ప్రాంతం పట్టణంలో ఒక ప్రముఖ సెంటర్ గా అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ మూడింటిని వచ్చే నెలలో ముఖ్యమంత్రి తో ప్రారంభోత్సవం చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి పనులు పూర్తి చేసి, అందుబాటులోకి వచ్చిన అనంతరం వాటిని కాపాడుకునే బాధ్యత ప్రజలు తీసుకోవాలని ఆయన సూచించారు. పట్టణ ప్రజలకు సంవత్సరం పొడవున వేసవికాలంలో కూడా మూడు పూటల రక్షిత మంచినీరు అందించేందుకు ఏర్పాటు చేశామన్నారు. 53 ఎకరాలలో రెండవ పంపుల చెరువు నిర్మాణం పూర్తి చేస్తున్నామని అన్నారు. పట్టణానికి ఆనుకొని ఉన్న పెంటపాడు, పెదతాడేపల్లి గ్రామాలకు కూడా, పురపాలక సంఘం మంచినీటిని సరఫరా చేస్తామని తెలియజేశారు. పట్టణంలో టౌన్ హాల్ నిర్మాణాన్ని కూడా చేపడతామని అన్నారు. అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అభివృద్ధి పనులను పరిశీలించి ప్రభుత్వానికి జాయింట్ కలెక్టర్ పి. రాహుల్ కుమార్ రెడ్డి నివేదిక ఇస్తారని, అనంతరం తదుపరి కార్యాచరణ ఉంటుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజరాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, బిజెపి ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, దువ్వ శ్రీనివాస్, మద్దాల మణికుమార్, ఎన్ వి సత్యనారాయణ, కాంట్రాక్టర్ శివ, కూచిపూడి అనిల్, బలుసు లక్ష్మణ్, వాడపల్లి సుబ్బరాజు, పైపోయిన వెంకటరామయ్య, పసల కొండ, బేటిన గిరిధర్, పసుమర్తి రామ్ లక్ష్మణ్, మద్దిపాటి రవితేజ, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, సత్తి జగన్ మోహన్ రావు, గట్టెం నాని, మలపాక చిట్టి, పాకనాటి తాతాజీ, మద్దిపాటి సత్యనారాయణ, కామిశెట్టి శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




## ఈ వి ఎమ్ గోదాముల భద్రతపై కలెక్టర్ కీర్తి చేకూరి తనిఖీలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 26**
తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్స్, గోదాములను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం పరిశీలించారు.
కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.పరిశీలన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వి ఎం ల భద్రత, నిల్వ విధానం, సీసీటీవీ పర్యవేక్షణ, భద్రతా సిబ్బంది ఏర్పాటు అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాముల భద్రతా ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నప్పటికీ, మరింత కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని సూచించారు.
24 గంటల సీసీటీవీ నిఘా నిరంతరంగా కొనసాగాలని, తగిన సంఖ్యలో భద్రతా సిబ్బంది నియామకం ఉండాలని అధికారు లకు ఆదేశించారు. , కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘాల ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ అన్ని భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్. శివరాముడు, తహసిల్దార్ పాపారావు, స్థానిక నాయకులు యేళ్ళ వీరభద్రరావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల మండలంలో22 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం....

**అడ్డతీగల ,పెన్ పవర్ ,మార్చి 26:** గ్రామ పంచాయతీలలో పదవీకాలం ముగిసిన నేపథ్యంలో, గ్రామస్థాయి పరిపాలనలో ఎటువంటి అంతరాయం కలగకుండా జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీ రాజ్ శాఖ మార్గదర్శకాల మేరకు అడ్డతీగల మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు, ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలోని డి .భీమవరం, దొర మామిడి, సోమన్నపాలెం, పంచాయతీలకు ప్రత్యేక అధికారిగా అడ్డతీగల తాసిల్దార్ ఎన్ .దొరకయ్యను . అడ్డతీగల బొడ్లంక, కోనలోవ, రాయపల్లి, తిమ్మాపురం, తుంగమడుగులు, పంచాయతీలకు ఏ.వి.వి కుమార్ అడ్డతీగల ఎంపీడీవో ను. ధాన్యం పాలెం,గొండోలు, కిమ్మూరు, ఎల్లవరం పంచాయతీలకు పి. క్రాంతి కుమారి సిడిపిఓ ను, డి. రామవరం, దాకోడు, దుచ్చర్తి, వీరవరం పంచాయతీలకు సిహెచ్.చ్ సావిత్రి అగ్రికల్చర్ ఆఫీసర్ ను, భీముడు పాటలు, వేటమామిడి పంచాయతీలకు వి శివరామ చందు జే.ఈ. ఆర్. డబ్ల్యు. ఎస్ ను, గొంటువానీ పాలెం, మట్లపాడు, పులి గోగులపాడు, పంచాయతీలకు సి.హెచ్ తరుణ్ పంచాయతీరాజ్ ను నియమిస్తూ,ఈ ఉత్తర్వులు 2026 మార్చి 25 తేదీతో విడుదల కాగా, 2026 ఏప్రిల్ 3 నుండి అమలులోకి రానున్నాయి.ఈ ఉత్తర్వుల ప్రకారం, గ్రామ పంచాయతీలకు ఎన్నికలు పూర్తయ్యి కొత్త సర్పంచ్‌లు, సభ్యులు బాధ్యతలు స్వీకరించే వరకు తాత్కాలికంగా ప్రత్యేక అధికారులు పరిపాలనను నిర్వహించనున్నారు. ఈ చర్యలు గ్రామస్థాయి పాలనలో నిరంతరత పాలన కొనసాగించేందుకు తీసుకున్నవిగా అధికార వర్గాలు వెల్లడించాయి.పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఖాళీలు ఏర్పడినప్పుడు ,పరిపాలన కొనసాగించేందుకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం, 1994లోని సెక్షన్ 143(3) ప్రకారం జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక అధికారులను నియమించే అధికారం ఉంది. ఈ నిబంధనలను ఆధారంగా తీసుకొని పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ జారీ చేసిన జి.ఓ. ఎం.ఎస్. నెం.47 ( 11, మార్చ్2026) ను అమలు చేస్తూ ,అదేవిధంగా కమిషనర్ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి వచ్చిన మెమో, అడ్డతీగల మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కు అందిన గ్రామ పంచాయతీ వివరాల ఆధారంగా, ఈ నియామకాలు ఖరారు చేయబడ్డాయి.

## దాసం బుల్లియ్య కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వడ్డి రఘురాం నాయుడు





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 26:**తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం ఆకుతీగపాడు గ్రామానికి చెందిన దాసం బుల్లియ్య ఇటీవల కాలం చేశారని తెలుసుకొన్న తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వడ్డి రఘురాం నాయుడు వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట పెంటపాడు మండల అధ్యక్షుడు కైగాల శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు ఆకుల శ్రీనివాస్, వీరబత్తులసత్యనారాణ, సోమిశెట్టి శ్రీను, చింతల నాగర దాసం, జాలపర్తి నాగేషు పెనుకుదురు రామదాసు, కునుకు పుల్లయ్య, వింజమూరి శ్రీనివాస్, గోక వెంకటేశ్వరావు, కునుకు పుల్లయ్య, వింజమూరి శ్రీనివాస్, గోక వెంకటేశ్వరావు, మకరాజు సతీష్ ,అశోక్ రాజు,రమేష్ రెడ్డి, కిరణ్ రెడ్డి, కె .చిన్న, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సరిహద్దు లో సిబ్బంది ఏర్పాటు -డిఎస్పి




**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,మార్చి 26;** ఆంధ్ర ప్రాంతం నుండి తెలంగాణకి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఆంధ్ర తెలంగాణ సరిహద్దు తాటి యాకులగూడెం చెక్పోస్ట్ వద్ద నూతనంగా సిబ్బందిని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానంగా ఉన్న వాహనాలను ఆపి తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు. ఇక్కడ ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈయనతోపాటు జీలుగుమిల్లి సిఐ బి వెంకటేశ్వరరావు, ఎస్సై వి క్రాంతి కుమార్ ,సిబ్బంది ఉన్నారు.

# ఆటోతో గుద్ది ఆపై గొడ్డలితో దాడి తల్లి కూతుళ్ళపై హత్యాయత్నం.



- కొత్తపల్లి గ్రామంలో నడిరోడ్డుపై ఘోర సంఘటన.
- డ్వాక్రా లో జరుగుతున్న అవినీతే ఈ దాడికి కారణం అంటున్న పలువురు.
- బాధిత మహిళను ముందే హెచ్చరించిన ఒక ఉపాధ్యాయుడు.
- తన భార్యపై దాడికి ఆ ఉపాధ్యాయుడే కారణం అన్న భర్త.

**గోకవరం పెన్ పవర్ మార్చి 27 :--** తెల్లవారింది ఎవరు పనిలో వాళ్ళు ఉన్నారు ప్రశాంతమైన పల్లె వాతావరణం అంతా ఎవరి పనిలో వాళ్ళు కీలకంగా ఉన్నారు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు గోకవరం మండలం కొత్తపల్లిలో జరిగిన సంఘటన దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.దుర్గ కాలనీకి చెందిన సి హెచ్ లావణ్య తన కుమార్తెను కళాశాలలో దింపడానికి వెళుతున్న సమయంలో తన ఇంటి ఎదురుగా ఉంటున్న కనకాల దుర్గాప్రసాద్ హెచ్ పి పెట్రోల్ బంకు దగ్గర తన ఆటో తో స్కూటీని గుద్దినట్లు వాళ్ళిద్దరూ కింద పడి పోగా బాధితురాలు లావణ్య ను అప్పటికే ఒక పథకం ప్రకారం తను కూడా తెచ్చుకున్న గొడ్డలితో ఆమెను హత్య చేయబోగా తల మీద వెనుక భాగంలో పక్కన బలమైన గాయ మైనదని స్థానికులు బాధితురాల్ని హుటాహుటిన గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ముద్దాయి పోలీస్ స్టేషన్ లో లొంగి



పోయాయినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మండలం లోని కామరాజుపేట గ్రామంలోని దుర్గా కాలనీకి చెందిన డ్వాక్రా వివాదం గత రెండు నెలలుగా చిలికి చిలికి గాలి వానగా మారి ఒక మహిళను ఆటోతో గుద్ది ఆపై గొడ్డలితో నరికి హత్యయత్నం చేసే వరకు వచ్చిందంటే అధికారులు ఏం చేస్తున్నారు అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒక్కసంఘం విషయంలోను కూడా సీరియస్ గా ఎందుకు పని చేయడం లేదు జిల్లాఅధికారులు నిద్రపోతున్నారా మండలానికి ఇంత అంటూ లంచాలు తీసుకొని వదిలేస్తున్నారా అంటూ పలువురు పాలు విధాలుగా డ్వాక్రా అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**అత్యయత్నం వెనుక ఆ ఉపాధ్యాయుడే :--**

నా భార్యను ముందే బెదిరించిన ఆ ఉపాధ్యాయుడె ఈ పని చేయించి ఉంటాడు అని ఆ ఉపాధ్యాయుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కస్టడీలోకి తీసుకుని దర్యాప్తు చేయాలని బాధితురాలు భర్త అధికారుల డిమాండ్ చేస్తున్నాడు. ఇదే గ్రామానికి చెందిన ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఈ దాడి చేయించడని వృత్తి కి ఎగనామం పెట్టి ప్రత్యక్ష రాజకీయాల్లో కూడా ఇతను పాల్గొనడం ఇతని మాట ఆలకించిన వాళ్ళని బెదిరింపులకు దిగడం ఇతనికి పరిపాటిగా ఉందని ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా నేను వైస్సార్సీపీ రాజకీయ నాయకుడిని నేనంటే మీకు లెక్క లేదా అంటూ తన ఉన్నతాధికారులను కూడా బెదిరింపులు చేసిన సంఘటనలో ఉన్నట్లు మండలంలో పుకార్లు బాహటంగానే వినిపిస్తున్నాయి. తాజాగా సదరు ఉపాధ్యాయుడు బాధితురాలని పలుమార్లు నీ అంతుచూస్తాం అంటూ బెదిరించినట్లు బాధితురాలు భర్త ఆరోపిస్తున్నాడు వీటన్నిటిని పరిగణలోనికి తీసుకుని ఈ అధ్యాయం సంఘటనలపై లోతుగా దర్యాప్తు చేసి ఆ ఉపాధ్యాయుడిని శిక్షించాలంటూ బాధితురాలు లావణ్య భర్త నగేష్ డిమాండ్ చేస్తున్నాడు.

**గోకవరం డ్వాక్రాలో ఒకరిపై ఒకరు దాడులు సర్వసాధారణం :--**

డ్వాక్రా వ్యవస్థలో పేరుకుపోయిన అవినీతి జవాబుదారీతనం కొరవడంతో రాష్ట్రవ్యాప్తంగా అనేక అవకతవకలు జరుగుతున్నాయి ఒక తవకులు లేని మండలం అంటూ ఎక్కడా లేదనడంలో అతిశయోక్తి కాదని పలువురు ఆరోపిస్తున్నారు ఎ మండలం లో ఏ సంఘాన్ని టచ్ చేసిన అవినీతి పంపే కనిపిస్తుంది. గోకవరం మండలంలో గత సంవత్సరం ఒక యానిమేటర్ను మరో యానిమేటర్ కార్యాలయంలోనే చంప చెల్లుమనిపించిన అధికారులు పట్టించుకోక పోవడం ఒక ఎత్తు అయితే జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడు లేనంతగా అవినీతి పేరుకుపోవడంతో ఇలా భౌతిక దాడులకు దిగాల్సిన పరిస్థితి ఉంటుందని పలువురు విజ్ఞులు అభిప్రాయపడుతున్నారు, ఇటీవల నూతన తూర్పుగోదావరి జిల్లా ఏర్పడిన తర్వాత కోట్లాది రూపాయలు అవినీతికి పాల్పడి దొరికిన అధికారులను విడిచి పెట్టడం వెనుక భారీగానే ఆర్థికపరమైన లావాదేవీలు జరిగినట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. పెరవలి మండలంలో ఆసరా సొమ్ము మహిళల ఖాతాలకు జమ చేయకుండా మీటింగ్ల పేరుతో డ్రా చేసుకుని దోచుకోవడం, రాజానగరం మండలంలో ఎర్రం పాలెం లో 70 లక్షల రూపాయలు నిధులు దుర్వినియోగ మైన సంబంధిత వారికి ప్రమోషన్ ఇచ్చి జిల్లా కార్యాలయాల్లో కూర్చోబెట్టడం. ఇలా జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో అనేక అవకతవకలు బయటికి వస్తున్న జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గోకవరంలో డ్వాక్రా గొడవలలో ఒక మహిళను మరో వ్యక్తి గొడ్డలితో నరికి చంపే ప్రయత్నం చేయగా ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకుని తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలైంది ఈ విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది దీనితో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ రాజమండ్రి ప్రాజెక్ట్ డైరెక్టర్ నగేష్ గోకవరం మండలంలోని సంఘటన స్థలానికి వెళ్లి విషయంపై ఆరా తీయడం జరిగింది ప్రాజెక్ట్ డైరెక్టర్ గోకవరం వచ్చారన్న విషయం మీడియాకు తెలిసి సంఘటనపై వివరణ కోరెందుకు మీడియా ప్రయత్నించగా మీడియాతో మాట్లాడడానికి ఆయన ముఖం సాటేయడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి వేలం పాటల నిర్వహణ



**గోకవరం పెన్ పవర్ మార్చి 27 :**-మండల కేంద్రమైన గోకవరం లోని పంచాయతీ ఆధ్వర్యంలో వివిధ మార్గాల ద్వారా పంచాయతీ వేలం పాటల నిర్వహణ ఎంపీడీవో ఎం గోవింద్ పర్యవేక్షణలో నిర్వహించారు. దీనికి సంబంధించి పంచాయతీ ఈవో సూరిబాబు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి వారం వారం మేకల సంత ద్వారా 2026 - 27 ఆర్థిక సంవత్సరంలో 10 లక్షల రూపాయలకు, వారం వారం కూరగాయల సంత 7 లక్షల 6,000 వెళ్ళినట్లు, డైలీ మార్కెట్ 471,000కి వెళ్లినట్లు,కబేళ 5000 కి పాత వార్తా పత్రాలు 1000 దక్కించు కున్నారని పంచాయతీ కార్యదర్శి సూరి బాబు తెలిపారు. ఈ బహిరంగ వేళలో ఎంపీడీఓ ఎమ్.గోవిందు పర్యవేక్షణలో పంచాయతీ అభివృద్ధి అధికారి సూరిబాబు నిర్వహించినట్లు తెలిపారుద

## గ్యాస్, పెట్రోలు కొరత లేదు జిసిసి మేనేజర్ కె. విజయలక్ష్మి...



**అడ్డతీగల ,పెన్ పవర్, మార్చ్26:**అడ్డతీగల మండలం లొ గ్యాస్ , పెట్రోలు కొరత లేదని అడ్డతీగల జిసిసి మేనేజర్ కె. విజయలక్ష్మి తెలిపారు. ఎవరు ఆందోళన చెందవద్దని గ్యాస్ బుక్ చేసుకున్న మూడు రోజుల తర్వాత గ్యాస్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కొంతమంది వినియోగదారులు ఖాళీ గ్యాస్ సిలిండర్ లేకుండానే ,గ్యాస్ బుక్ చేస్తున్నారని, అటువంటివారు రెండవ బండ ఉంచుకుని, గ్యాస్ బుక్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. విద్యాసంస్థల కి వారికి కావలసిన గ్యాస్ సరఫరా జరుగుతుందని తెలిపారు. ఎవరికి ఎటువంటి సమాచారం కావాల్సిన తమ కార్యాలయ సిబ్బందిని సంప్రదించవలసిందిగా తెలిపారు. వదంతులు నమ్మొద్దని మేనేజర్ విజయలక్ష్మి తెలిపారు.

# జిల్లాలో రబి పంటకు సంబంధించి 7.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ





- తాడేపల్లిగూడెం మండలం నుంచి 90 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి

**తాడేపల్లిగూడెం: పెన్ పవర్ మార్చి 26.**జిల్లాలో మొత్తం 7.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించి, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. తాడేపల్లిగూడెం మండలం మోదుగుగుంట గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అలాగే క్షేత్రస్థాయిలో కోతకు సిద్ధమైన వరి పంటను పరిశీలించారు. జిల్లాలో రైతు భరోసా కేంద్రాల (ఆర్ఎస్కేలు) ద్వారా ఏప్రిల్ 1వ తేదీ నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభమవుతుందని తెలిపారు. జిల్లాలో రబి సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను సిద్ధం చేసింది. ముందుగా తాడేపల్లిగూడెం మండలం నుంచే 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా గోనె సంచులు, సిబ్బంది, రవాణా సదుపాయాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రైతులు మధ్యదళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కే తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. జిల్లాలో సుమారు రెండు కోట్ల గన్ని సంచులు సమీకరించామని, రైతులు వాటిని స్వీకరించే సమయంలో నాణ్యతను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. చిరిగిన లేదా నాసిరకం సంచులను తీసుకోకూడదని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు తేమ శాతం ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని, మిల్లులకు ధాన్యం పంపే ముందు తప్పనిసరిగా ట్రక్ షీట్ జనరేట్ చేసుకోవాలని సూచించారు. ఈ విధానంతో రైతులకు చెల్లింపులు సకాలంలో జరుగుతాయని వివరించారు. రవాణా వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లను సమయానికి పునరుద్ధరించుకోవాలని, ధాన్యం కొలతలు, రవాణా లేదా చెల్లింపుల విషయంలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. కోతల సమయంలో డీజిల్ కొరతపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, డీజిల్ సరఫరా విషయంలో ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, ఏడీఏ ఆర్.గంగాధర్ రావు, ఎంఏఓ టి.నారాయణరావు, తహసిల్దార్ రాజరాజేశ్వరి, గ్రామ సర్పంచ్ జానకి సీతారామయ్య, సిద్ధ వీరయ్య, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ, మార్కెటింగ్, మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చెంనాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి గొర్రెల శ్రీధర్





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 26.**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, పాడి పరిశ్రమ, పశుసంవర్ధక, సహకార, మార్కెటింగ్, మత్స్యశాఖ మంత్రివర్యులు కింజరపు అచ్చెంనాయుడు
పుట్టినరోజు సందర్భంగా విజయవాడ క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్..
శ్రీ గొర్రెల శ్రీధర్ తో పాటుగా గొర్రెల శ్రీధర్ యువసేన సభ్యులు పాల్గొని అచ్చెన్నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వై రామవరం, గుర్తేడు మండలాల్లో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు నియామకం

**వై రామవరం /గుర్తేడు, పెన్ పవర్,మార్చ్ 26 :** వై రామవరం,గుర్తేడు మండలాల్లో ఉన్న 17 పంచాయితీలలో స్పెషల్ ఆఫీసర్ల నియామకం ప్రభుత్వ ఆదేశాల మేరకు అప్పాయింట్ చేయడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం గుర్తేడు మండలంలో ఉన్న గుర్తేడు, బొడ్డగండి పంచాయితీలకు ఆర్ ఎస్ ఎస్ రాజు డిప్యూటీ ఎంపీడీవో, దార గడ్డ పంచాయతీకి పి. వేణుగోపాల్ తహసిల్దార్, పాతకోట పంచాయతీకి ఎం. జోగేశ్వరరావు మండల విద్యాశాఖ అధికారి 2, కానివాడ పంచాయతీకి ఆర్డబ్ల్యూఎస్ జెఈ ఎల్.మణికంఠ ను నియమించడం జరిగిందన్నారు. వై రామవరం మండలంలో యార్లగడ్డ పంచాయతీకి ఏవో ఎం సుజాత, పి.ఎర్రగొండ, ఎర్రం రెడ్డిపాలెం, వై రామవరం పంచాయతీలకు ఆర్ఎస్ఎస్ రాజు, చింతలపూడి పంచాయతీకి ఆర్డబ్ల్యూఎస్ జేఈ ఎల్ మణికంఠ, కోట పంచాయతీకి ఎంఈఓ 2 ఎం జోగేశ్వరరావు, దాలిపాడు దేవరమడుగుల పంచాయతీలకు ఎంపీడీవో కే బాపన్న దొర, చామగడ్డ చవిటి దిబ్బలు పనసల పాలెం పంచాయితీలకు మండల తాసిల్దార్ పి వేణుగోపాల్, కే ఎర్రగొండ పంచాయతీకి సిహెచ్ వీరభద్రరావు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ వై రామవరం వారిని నియమించడం జరిగిందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com


# సూరంపాలెం రిజర్వాయర్‌లో నావ ప్రమాదం





★ యువకుడు గల్లంతు
★ గాలింపు చర్యలు కొనసాగింపు

**గంగవరం, పెన్ పవర్, మార్చి 26:**సూరంపాలెం రిజర్వాయర్ వద్ద జరిగిన నావ ప్రమాదంలో ఒక యువకుడు గల్లంతైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న వెంటనే గంగవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. స్థానికులు అందించిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై రిజర్వాయర్ వద్దకు వచ్చి నావలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో నావ అకస్మాత్తుగా తిరగబడడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ఇద్దరు యువకులు ప్రాణాలతో ఒడ్డుకు చేరుకోగా, మరో యువకుడు నీటిలో కనిపించకుండా పోయాడు.ఘటనతో భయాందోళనకు గురైన ఇద్దరు యువకులు అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో గంగవరం ఎస్ఐ వెంకయ్య సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు.గురువారం ఉదయం నుంచి గజ ఈతగాళ్ల సహాయంతో రిజర్వాయర్‌లో విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అయితే ప్రాజెక్టు లోతు ఎక్కువగా ఉండటంతో గల్లంతైన వ్యక్తి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు.ఇదిలా ఉండగా, సంఘటనా స్థలంలో వదిలి వెళ్లిన ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ వాహనం నెల్లిపూడి ప్రాంతానికి చెందినదిగా గుర్తించినట్లు సమాచారం. వాహనం ఆధారంగా గల్లంతైన యువకుడి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.ఈ ఘటనపై తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ గల్లంతైన వ్యక్తిని గుర్తించేందుకు పోలీసులు, రెవెన్యూ శాఖ సిబ్బంది సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా ఎస్‌డిఆర్ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) బృందాన్ని పంపించాలని ఉన్నతాధికారులను కోరినట్లు చెప్పారు.ఎస్‌డిఆర్ఎఫ్ బృందం చేరుకున్న వెంటనే రేపు ఉదయం నుంచి మరింత విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.




## ఆదిత్య యూనివర్సిటీ లో ప్రభుత్వ ఉద్యోగాలపై పూర్వ విద్యార్థి చే అవగాహన





**గండేపల్లి, పెన్ పవర్, మార్చి, 26:**గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య యూనివర్సిటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "ప్రభుత్వ పరీక్షలు మరియు గ్రూప్ సర్వీసెస్ ప్రిపరేషన్ కోసం విజయ వ్యూహాలు" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆదిత్య పూర్వ విద్యార్థి ఇటీవల ఏ.పి.పి.ఎస్.సి (గ్రూప్-1) పరీక్షల్లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్సెస్ గా ఎంపికైన (20072011 బ్యాచ్) కు చెందిన కె. రాజా రమేష్ బాబు ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధం కావడం పై సమగ్ర మార్గదర్శనం అందించారు. టైమ్ మేనేజ్‌మెంట్, స్మార్ట్ స్టడీ టెక్నిక్స్, పరీక్షా విధానం వంటి అంశాలపై విలువైన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రో-చాన్సలర్ డా. ఎన్. సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ చాన్సలర్ డా. ఎం. బి. శ్రీనివాస్, ప్రో-వైస్ చాన్సలర్ డా. ఏ. రమేష్, ఏ.పి.పి.ఎస్.సి (గ్రూప్-1) పరీక్షల్లో ఎంపికైనందుకు కె. రాజా రమేష్ బాబు ని అభినందించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.అలుమ్నీ కోఆర్డినేటర్ డా. ఏ. ఆర్. వసంత, అసోసియేట్ ప్రొఫెసర్, కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. అతిథిని కళాశాల తరపున దుశ్శాలువా జ్ఞాపిక అందించారు.

## మాట నిలబెట్టుకున్న నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేసిన గుబ్బల మూర్తి



**కొత్తపేట,పెన్ పవర్,మార్చి26;**శెట్టిబలిజ జాతి చరిత్రలో సువర్ణ అధ్యాయంగా మార్చి 23ను నిలిపేలా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా ప్రకటించారని సీనియర్ టిడిపి నాయకుడు గుబ్బల మూర్తి అన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో యావత్ శెట్టిబలిజ జాతి రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్, కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, రెడ్డి అనంత కుమారి, గుత్తుల సాయి లకు ధన్యవాదాలు తెలిపారు. బోడసుకుర్రు వంతెనకు దొమ్మేటి వెంకటరెడ్డి పేరు పెట్టాలని, కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు.

## రాంగ్ రూట్లో ఇసుక లారీలు.. ప్రమాదానికి ఆహ్వానం



**రావులపాలెం పెన్ పవర్ మార్చి 26:**గోపాలపురం గోదావరి బ్రిడ్జి సమీపం నుండి గోపాలపురం వరకు నేషనల్ హైవేపై రాంగ్ రూట్లో ఇసుక లోడుతో లారీలు సంచరిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఈ మార్గంలో వాహనాలు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తుండగా, ఎదురుగా వస్తున్న ఈ లారీలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

ప్రత్యేకంగా రాత్రి వేళల్లో, దృశ్యమానం తక్కువగా ఉన్న సమయంలో ఇలాంటి రాంగ్ రూట్ ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారుతోంది. ఏ క్షణమైనా ఎదురెదురుగా వాహనాలు ఢీకొనే ప్రమాదం ఉండటంతో భారీ ప్రాణనష్టం సంభవించే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కేవలం కొంతమంది లాభాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్న ఈ పరిస్థితిని అధికారులు వెంటనే నియంత్రించాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఇసుక రవాణా పేరుతో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ రాంగ్ రూట్లో లారీలు నడపడం పూర్తిగా చట్ట విరుద్ధమని పేర్కొంటున్నారు.

ఇప్పటికైనా పోలీసులు చిన్న వాహనాలపై మాత్రమే కాకుండా, ఇలాంటి ప్రమాదకరమైన రాంగ్ రూట్ ట్రాఫిక్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా అటవీ సంరక్షణపై అవగాహన సదస్సు




**వి.ఆర్.పురం పెన్.పవర్.మార్చి.26 :**మండలంలోని బురుగువాడ సెక్షన్,పరిధిలో నివసిస్తున్నస్థానిక నివాస గిరిజనులకు గురువారం అటవీశాఖ అదికారి(ఎప్.ఆర్.ఓ)రామకృష్ణ,(సి.ఎ.ఎం.పి.ఎ.) ఆధ్వర్యంలోఅటవీ సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎప్.ఆర్.ఓ.రామకృష్ణ,మాట్లాడుతూ ,అడవుల సంరక్షణ బాధ్యత మన అందరిబాధ్యత, వన్యప్రాణుల రక్షణ,కూడామన అందరి బాధ్యత అంటూతెలిపారు.వన్యప్రాణుల రక్షణ, పర్యావరణ సమతుల్యత,మానవ-వన్యప్రాణి సంఘర్షణ నివారణపైగ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి,అవగాహనకల్పించారు.అడవులను కాపాడుకోవడం ద్వారానే మనకు కావాల్సిన స్వచ్ఛమైన గాలి, నీరు లభిస్తాయని ఆయన వివరించారు.అటవీ సంరక్షణలో తమ వంతు సహకారం ప్రతి ఒక్కరూ అందించా లని,కోరారు.ఈ కార్యక్రమంలో వి.ఆర్.పురం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్.డి.వై.ఆర్.ఓ ధర్మయ్య జీడిగుప్ప డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి బురుగువాడ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్,(ఎప్.ఎస్.ఓ)ఎం.రాధ జి.టి.డి.డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పి. నాగమణి అటవీ శాఖ రేంజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెనుమళ్ళ మోడల్ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




**కాజులూరు, పెన్ పవర్, మార్చి 26:**కాజులూరు మండలం పెనుమళ్ళ గ్రామంలోని మోడల్ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యా కమిటీ చైర్మన్ బుద్దాల సత్యవెంకటరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పాల నాగప్రసాద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, ఉపాధ్యాయులు పత్తి నారాయణ, లలిత టీచర్, ఫాతిమా టీచర్ వేడుకలను సమన్వయం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.అలాగే పెనుమళ్ళ హైస్కూల్ హెడ్‌మాస్టర్ వై. శ్రీనివాసు, డీసీ సభ్యుడు పేపకాయల బాబ్జి, మాజీ గ్రామ సర్పంచ్ వనం వీరబ్రహ్మం, గ్రామ కమిటీ అధ్యక్షులు చక్కపల్లి సూర్యనారాయణ, గ్రామ పెద్దలు సూరంపూడి రాముడు, సీఆర్పీ పి. శ్రీనివాసు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.

## చంద్రబాబు,నారా లోకేష్ తగిన మూల్యం చెల్లించుకునేంతవరకు వదిలిపెట్టను.





- సమాజం తలదించుకునేలా రాష్ట్రంలో కూటమి పాలన.
- ముద్రగడ కాపు జాతిలో పుట్టినందుకు జాతి యావత్తు గర్వపడాలి.
- ముద్రగడ నివాసంలో వైసిపి నాయకులు అంబటి రాంబాబు.

**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 26:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ తగిన మూల్యం చెల్లించుకునేంతవరకు వదిలిపెట్టనని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండతో ప్రజల సహకారంతో న్యాయ పోరాటం చేస్తూనే ఉంటానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి రాంబాబు అన్నారు.మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభంను కిర్లంపూడి ఆయన నివాసంలో అంబటి రాంబాబు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముద్రగడ ఇంటికి చేరుకున్న రాంబాబుకు ముద్రగడతోపాటు,ఆయన తనయుడు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు విలేకరులతో మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ముద్రగడ కుటుంబంపై దాడి దాడి చేయడమే కాకుండా, ఆయన కుటుంబ సభ్యులపట్ల అమానుషంగా ప్రవర్తించిందన్నారు.దానికి ప్రతిఫలంగా ఐదు సంవత్సరాలు టిడిపి అధికారం కోల్పోయిందని గుర్తుచేశారు.ముద్రగడ లాంటి పట్టుదల గల వ్యక్తి అరుదుగా ఉంటారని, ఇచ్చిన మాట కోసం పేరు మార్చుకున్న ఘనత ముద్రగడకే దక్కుతుందన్నారు. ముద్రగడ లాంటి వ్యక్తి కాపు కులంలో పుట్టినందుకు కాపు జాతి గర్వపడాలన్నారు.కూటమి ప్రభుత్వం నాపై దాడి చేసి నా ఇంటిని, కారును, ఫర్నిచర్ ను ధ్వంసం చేసి అత్యాయత్నం చేసేందుకు ప్రయత్నించిందన్నారు. నా కుటుంబ సభ్యుల పట్ల అమానుషంగా ప్రవర్తించి నన్ను జైల్లో పెట్టి ఇబ్బందులకు గురి చేసిందన్నారు.నాపై ఎన్ని కేసులు పెట్టినా నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజా సహకారంతో న్యాయపోరాటం చేస్తూనే ఉంటానన్నారు. చంద్రబాబును లోకేష్ ను వదిలిపెట్టేది లేదని, ఇప్పటికే హైకోర్టులో రెండు రిట్ పిటిషన్ లు వేయడం జరిగిందన్నారు. మా పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి అండతో ముద్రగడ లాంటి నాయకుల ఆశీస్సులతో నా కులం బలంతో దేనికైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని రాంబాబు అన్నారు.ఈ సమావేశంలో ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబు, జక్కంపూడి రాజా,చినబిల్లి వెంకటరాయుడు,తోట రామకృష్ణయనమల శ్రీకృష్ణుడు,అధిక సంఖ్యలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## సిద్ధం కానీ చిన్నస్వామి స్టేడియం.. ఆర్సీబీ VS ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్ జరిగేది డౌటే!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ( ఐపీఎల్) 2026 సీజన్ కేవలం రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 28వ తేదీన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరగాల్సిన తొలి మ్యాచ్‌కు వేదికైన ఎం. చిన్నస్వామి స్టేడియం ఇంకా సిద్ధం కాలేదని సమాచారం. ఈఎస్‌పీఎన్ క్రిక్ఇన్ఫో నివేదిక ప్రకారం.. ఈ మ్యాచ్‌కు కేవలం రెండే రోజుల సమయం మాత్రమే ఉన్నా, స్టేడియం ఇంకా 'నిర్మాణ ప్రాంతం'లా కనిపిస్తోంది. మైదానం సిద్ధంగా ఉన్నప్పటికీ, స్టేడియం లోపల వడ్రంగులు, మేస్త్రీలు, కాంట్రాక్టర్లు ఇంకా పనులు చేస్తున్నట్లు తెలుస్తుంది. గ్రౌండ్ ప్రవేశ ద్వారాల దగ్గర ప్లైవుడ్ షీట్లు, నిర్మాణ సామాగ్రి చెల్లాచెదురుగా పడి ఉండటం కనిపిస్తున్నాయి. గతేడాది జూన్ 4వ తేదీన జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించడంతో, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (KSCA) ఫ్యాన్ సెక్షన్లు, ఎగ్జిట్ పాయింట్ల వద్ద భారీగా మార్పులు చేపట్టింది. వాస్తవానికి ఈ పనులన్నీ మార్చి 15వ తేదీ నాటికే పూర్తి కావాల్సి ఉంది. కానీ, మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం చేసిన మార్పుల వల్ల ఇంకా పనులు జరుగుతున్నాయి. గత నాలుగు రోజులుగా మేము నిద్ర కూడా పోలేదని అక్కడ పని చేస్తున్న కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెంగళూరులో జరిగిన విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి గౌరవార్థం, ఈ ఏడాది ఐపీఎల్ ప్రారంభ వేడుకలను రద్దు చేస్తున్నట్లు బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. కానీ మే 31వ తేదీన జరిగే ఫైనల్ రోజున గ్రాండ్ క్లోజింగ్ సెర్మనీని నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నామని బోర్డు కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. ఒకవైపు నిమిషాల వ్యవధిలోనే టిక్కెట్లు అమ్ముడైపోగా, మరోవైపు స్టేడియం పనులు ఇంకా పూర్తికాకపోవడంతో అభిమానుల్లో ఆందోళన నెలకొంది. మార్చి 28వ తేదీన జరగబోయే మ్యాచ్ సమయానికి స్టేడియం పూర్తిగా ముస్తాబవుతుందా లేదా అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

# టైటిల్ వేటలో సన్‌రైజర్స్ హైదరాబాద్.. జట్టు బలం, బలహీనతలు ఇవే



**హైదరాబాద్ పెన్ పవర్:** మరో రెండు రోజుల్లో ప్రారంభమయ్యే ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో టైటిల్‌పై గురి పెట్టింది. చివరగా డేవిడ్ వార్నర్ కెప్టెన్సీలో 2016లో ఎస్ఆర్‌హెచ్ టైటిల్ అందుకుంది. అనంతరం 2018, 2024 సీజన్లలో ఫైనల్ వరకు వెళ్లినా విజేతగా నిలవలేదు.. గతేడాది పేలవ ప్రదర్శనతో 6వ స్థానంతో సరిపెట్టుకుంది. ఈ సారైనా మెరుగైన ప్రదర్శనతో టైటిల్ కొట్టాలనే కసితో ఉంది. ఫిట్‌నెస్ సమస్యలతో ప్యాట్ కమిన్స్ ఆరంభ మ్యాచ్‌లకు దూరం కావడంతో టీమ్ కి గట్టి షాక్ తగిలింది. విధ్వంసకరమైన బ్యాటింగ్ ఉన్నా, బౌలింగ్ విభాగం మాత్రం బలహీనంగా కనిపిస్తుంది. కమిన్స్ లేని లోటును తీర్చే బౌలర్ ఎవరు కనిపించడం లేదు?.. అంతేకాకుండా వేలంలోకి వదిలేసిన మహమ్మద్ షమీ స్థానాన్ని భర్తీ చేసే పేసర్ ఎవరనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిలిగిపోయింది.

సన్‌రైజర్స్ హైదరాబాద్ 250ం పరుగులు చేసినా మ్యాచ్ గెలిచే ప్రసక్తి లేదని మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఇప్పటికే చెప్పాడు. విధ్వంసకర బ్యాటర్లు జట్టులో ఉంటే, ఆల్‌టైమ్ రికార్డు స్కోర్లు నమోదు అవుతాయి.. కానీ జట్టు గెలుస్తుందా? అంటే చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. గత ఎడిషన్‌లోనూ పేలవ బౌలింగ్ సన్‌రైజర్స్ విజయవకాశాలను బాగా దెబ్బతీసింది. ప్రాక్టీస్‌లో ఆరెంజ్ ఆర్మీ బ్యాటర్లే దూకుడుగా ఆడి బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ క్రమంలోనే దూకుడే జట్టుకు బలం, బలహీనతగా మారిందనే టాక్ వినిపిస్తుంది. గత సీజన్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్లాట్ పిచ్‌లపై ఆడిన మ్యాచ్‌ల్లో విజయం సాధించినా.. స్లో వికెట్స్‌పై దారుణంగా ఓడింది. కాస్త నెమ్మదిగా ఉన్న పిచ్‌పై ఎస్ ఆర్ హెచ్ బ్యాటర్లు విఫలం కాగా, బౌలర్లు పూర్తిగా చేతులెత్తేస్తున్నారు.

ఈ సమస్యను అధిగమించేందుకే సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ బౌలర్లను మినీ వేలంలో దక్కించుకుంది. స్మరణ్ రవిచంద్రన్, హర్ష్ దూబె, శివాంగ్ కుమార్, ప్రఫుల్ హింగె, శివమ్ మావి, సకిబ్ హుస్సేన్, క్రైనిస్ ఫులెట్రా వంటి వారిని కొనుగోలు చేసింది. కానీ ఇందులో మెజార్టీ ప్లేయర్స్ కి ఒక్క ఐపీఎల్ మ్యాచ్ ఆడిన అనుభవం కూడా లేదు. వీళ్లలో ఏ ఇద్దరు అసాధారణ ప్రదర్శన చేసినా సన్‌రైజర్స్ బౌలింగ్ కష్టాలు తీరిపోయినట్లే.. లేదంటే ఈసారి కూడా జట్టు ప్లే ఆఫ్స్ చేరకుండా కష్టమే అని చెప్పాలి.

## సొంతగడ్డపై టీమిండియా 2026-27 షెడ్యూల్ ఇదిగో... హైదరాబాద్‌లో రెండు మ్యాచ్‌లు



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ అభిమానులకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) శుభవార్త అందించింది. 2026-27 సీజన్‌కు సంబంధించి టీమిండియా స్వదేశంలో ఆడనున్న అంతర్జాతీయ మ్యాచ్‌ల పూర్తి షెడ్యూల్‌ను గురువారం ప్రకటించింది. ఈ సీజన్‌లో వెస్టిండీస్, శ్రీలంక, జింబాబ్వే, ఆస్ట్రేలియా జట్లు భారత్‌లో పర్యటించనున్నాయి. దేశవ్యాప్తంగా మొత్తం 17 నగరాల్లో 22 అంతర్జాతీయ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ షెడ్యూల్‌లో కొన్ని ప్రత్యేకతలు కూడా ఉన్నాయి. అక్టోబర్ 2024 తర్వాత తొలిసారిగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం అంతర్జాతీయ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. అలాగే, ప్రతిష్టాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా గౌహతిలోని బర్సపరా స్టేడియం మొదటిసారి ఒక టెస్ట్ మ్యాచ్ నిర్వహించనుంది.

షెడ్యూల్ వివరాల్లోకి వెళ్తే, ఈ హోమ్ సీజన్ వెస్టిండీస్ పర్యటనతో ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 17 వరకు జరిగే ఈ టూర్‌లో మూడు వన్డేలు, ఐదు టీ20లు ఉంటాయి. వన్డేలకు త్రివేంద్రం, గౌహతి, న్యూ చండీగఢ్ ఆతిథ్యం ఇస్తుండగా.. లక్నో, రాంచీ, ఇండోర్, హైదరాబాద్, బెంగళూరు నగరాలు టీ20 మ్యాచ్‌లకు వేదికలుగా నిలవనున్నాయి.

ఆ తర్వాత, డిసెంబర్‌లో శ్రీలంక జట్టు భారత్‌లో పర్యటిస్తుంది. డిసెంబర్ 13 నుంచి 27 వరకు జరిగే ఈ సిరీస్‌లో మూడు వన్డేలు, మూడు టీ20లు ఉంటాయి. వన్డేలు ఢిల్లీ, బెంగళూరు, అహ్మదాబాద్‌లలో జరగనుండగా.. రాజ్‌కోట్, కటక్, పుణేలలో టీ20 మ్యాచ్‌లు నిర్వహిస్తారు.

కొత్త ఏడాది ఆరంభంలో, జనవరి 3 నుంచి 9 వరకు జింబాబ్వే జట్టు భారత్‌లో పర్యటించి మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లకు కోల్‌కతా, హైదరాబాద్, ముంబై నగరాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. దీంతో హైదరాబాద్ నగరానికి ఈ సీజన్‌లో రెండు అంతర్జాతీయ మ్యాచ్‌లు దక్కినట్లయింది. ఈ సీజన్‌కు ప్రధాన ఆకర్షణగా, అభిమానులు ఎంతగానో ఎదురుచూసే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నిలవనుంది. జనవరి 21 నుంచి మార్చి 3 వరకు ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ జరగనుంది. నాగ్‌పూర్‌లో తొలి టెస్టు ప్రారంభం కానుండగా, ఆ తర్వాత చెన్నై, గౌహతి, రాంచీ, అహ్మదాబాద్‌లలో మిగిలిన మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రపంచంలోని రెండు అగ్రశ్రేణి జట్ల మధ్య జరిగే ఈ సిరీస్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సుదీర్ఘ షెడ్యూల్ దేశంలోని క్రికెట్ అభిమానులకు అసలైన పండగను తీసుకురానుంది.



నేహా శెట్టి పీచ్ చీరలో టైమ్‌లెస్ గాంభీర్యంతో స్టన్ చేసింది

# పెద్ది చుట్టూ మూడు 'సవాళ్లు'.. ఏం జరుగుతుందో?



టాలీవుడ్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం నటిస్తున్న భారీ చిత్రం పెద్ది విడుదలకు సిద్ధమవుతున్న వేళ.. ఆ సినిమాపై ప్రస్తుత పరిస్థితుల ప్రభావం ఎలా ఉంటుందన్నది ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చగా మారింది. ముఖ్యంగా ఏప్రిల్ 30న విడుదల నేపథ్యంలో మూడు విషయాలు ఆ చిత్రానికి సవాళ్లుగా నిలుస్తున్నాయని టాక్ వినిపిస్తోంది. అసలేమైంది? అవేంటి?

మొదటిది.. మిడిల్ ఈస్ట్ లో కొనసాగుతున్న ఇజ్రాయెల్- అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం. యుద్ధ వాతావరణం కారణంగా ఇంటర్నేషనల్ మార్కెట్ లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉంది. అందుకే రవాణా ఖర్చులు పెరగడం వల్ల సినిమా థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్యపై ప్రభావం పడే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది.ఇదే పరిస్థితి నెల రోజులు కొనసాగితే, పెద్ది సినిమా థియేట్రికల్ కలెక్షన్లపై కూడా ఆ ఎఫెక్ట్ పడొచ్చని అంచనాలు వెలువడుతున్నాయి. అదే సమయంలో రెండో సవాల్ విషయానికొస్తే.. బాలీవుడ్ చిత్రం ధురంధర్ 2. బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతోంది. వరల్డ్ వైడ్ గా భారీ వసూళ్లు సాధిస్తూ, ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రేక్షకుల ఖర్చు సామర్థ్యం తగ్గే అవకాశం ఉంది.ఫిబ్రవరిలో సంక్రాంతి సినిమాలపై భారీగా ఖర్చు చేసిన ప్రేక్షకులు తర్వాత కొంత కాలం సినిమాలకు దూరంగా ఉన్నట్లు, ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఏర్పడవచ్చని టాక్ వినిపిస్తోంది. అదే సమయంలో బ్యాండ్ మేళం, డెకాయిట్, బైకర్, స్వయంభూ వంటి చిన్న, మీడియం రేంజ్ చిత్రాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటే, ఏప్రిల్ చివరికి ప్రేక్షకుల ఖర్చు కోసం ఆలోచించే అవకాశం ఉంది.ముఖ్యంగా ఇప్పుడు మూడో సవాల్.. ఐపీఎల్. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ఆ టోర్నీ క్రేజ్ హై లెవెల్ లో ఉంటుంది. ముఖ్యంగా ఆర్సీబీ, రాజస్థాన్ జట్లు కొత్త యజమానులతో భారీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఈ రెండు ఫ్రాంచైజీలు భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టి, తమ జట్లను మరింత అట్రాక్టివ్ గా మార్చే ప్రయత్నంలో ఉన్నాయి. దీంతో ప్రేక్షకుల దృష్టి ఎక్కువగా క్రికెట్ పైనే ఉంటోంది.టెలివిజన్, డిజిటల్ ప్లాట్ ఫామ్స్ లో ఐపీఎల్ మ్యాచ్ లు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుండటంతో, సినిమాలకు తగిన స్పేస్ దక్కకపోవచ్చని ప్రచారం జరుగుతోంది. అలా మూడు సవాళ్ల మధ్య పెద్ది రిలీజ్ అవుతోంది. అయినప్పటికీ రామ్ చరణ్ స్టార్ డమ్, సినిమాపై ఉన్న అంచనాలు, కంటెంట్.. అన్నీ కలిసి ఆ అడ్డంకులను అధిగమించగలవా అన్నది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. పెద్ది ఎలా రాణిస్తుందోననేది హాట్ టాపిక్ గా మారింది. ప్రేక్షకుల రెస్పాన్స్, మౌత్ టాక్, ఓపెనింగ్ కలెక్షన్లే సినిమా ఫ్యూచర్ ను డిసైడ్ చేయనున్నాయనే చెప్పాలి.



ప్రియాంక జవాల్కర్ గోల్డెన్ అవర్ గ్లామ్ లుక్‌లో మెరిసింది

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965